

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 23 ఏప్రిల్ 2025 పేజీలు 8


# భూ సమస్యల పరిష్కారానికె భూ భారతి

## - ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ధరణి ద్వారా పరిష్కారం కాని భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం భూ భారతి అర్. ఓ .అర్ చట్టం 2025 ఏప్రిల్ 14 న అంబేద్కర్ జయంతి రోజున అమలు లోకి తీసుకు వచ్చినట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు అన్నారు. మంగళవారం భూత్పూర్ మండలం కె.వివిన్ పంక్షన్ హాల్‌లో నిర్వహించిన భూ భారతి సమావేశం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సదస్సులో మంత్రి మాట్లాడుతూ భూభారతి చట్టం అమలు లోకి రాకముందు ఎన్నో రకాల భూ సమస్యలతో రైతులు,సామాన్య ప్రజలు ఇబ్బంది ఎదురుకొన్నారని తెలిపారు. భూమి హక్కు గౌరవం,అత్మ విశ్వాసం, ధైర్యం అని అన్నారు.గత 50,60 సంవత్సరాల క్రితం తెల్ల కాగితాలపై కొనుగోలు చేసిన సాదా బైనామా రెవిన్యూ రికార్డుల్లో నమోదు చేయలేధని తెలిపారు.భూమి కొనుగోలు చేసిన పట్టాదారు రికార్డు లో నమోదు కాక పోవడం కారణంగా రైతుకు బంధు,రైతు భరోసా రాలేదని తెలిపారు. సాగు చేసుకునే రైతు పేరు కాకుండా ధరణిలో ఉన్న వారే యజమానులుగా వ్యవహరిస్తున్నారు. దాన్ని ఆసరా చేసుకుని తిరిగి రిజిస్ట్రేషన్ చేయాలంటే మళ్ళీ డబ్బులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు.భూ సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాక ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారని అన్నారు.భూ రికార్డులను సవరణ చేసేందుకు అధికారులకు అధికారం లేదని అన్నారు. రకరకాల భూ సమస్యలతో రైతులు మనోవేదనకు గురయ్యారని, చాలామంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. ధరణి ద్వారా నష్టపోయిన రైతులకు న్యాయం చేసేందుకు భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు.పాస్ పుస్తకాల్లో సవరణలు నిర్దేశిత సమయంలోగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. గతం లో ఇచ్చిన దరఖాస్తులను,సాధా బైనామా దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. సర్వే నెంబర్, గ్రామం,మండలం,సెల్ నెంబర్ తో సంతకం చేసి తహశీల్దార్, అర్.డి. ఓ కు దరఖాస్తు చేసి రశీదు పొందాలని అన్నారు.దరఖాస్తు వాట్సఅప్, మెయిల్ ద్వారా పంపాలని అన్నారు.నూతన చట్టం ద్వారా కార్యాలయాలకు తిరగవలసి న అవసరం లేదని,దరఖాస్తు చేసుకున్న గ్రామ వి .ఏ.ఓ వెరిఫై చేసి నెల రోజుల్లో పరిష్కరించాలి లేదా తిరస్కరణ చేయాలని అన్నారు. సక్రమంగా ఉన్న దరఖాస్తు తిరస్కరణ చేస్తే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతాంగాన్ని ఇబ్బంది పెట్టకుండా భూ సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. రైతుబంధు, ఇలాంటి పథకాలు ఇంకా%న% అందుబాటులో రాలేదని ప్రతిపక్ష పార్టీలు అంటున్నారు. వాస్తవాలకు విరుద్ధంగా ప్రచారం జరుగుతుందని,రైతు సంఘాలు, మహిళా సంఘాలు,యువజన సంఘాలు,రచ్చ బండ ద్వారా చర్చ జరిగి ప్రజలకు వాస్తవాలు తెలుపాలని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన 64 సం ల లో 21 మంది ముఖ్యమంత్రులుగా పని చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు 64 సంవత్సరంలో 65 వేల కోట్లు అప్పు ఉంటే నెలకు 600 కోట్ల రూ.లు వడ్డీ అప్పు కడితే కె.సి.అర్ సి.ఎం.గా పది సంవత్సరాల కాలంలో ఏడు లక్షల 30 వేల కోట్ల రూపాయల అప్పు చేసినట్లు తెలిపారు.ఈ అప్పుకు ప్రభుత్వం నెలకు 6500 కోట్ల వడ్డీ కడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత లక్ష 50 వేల కోట్ల రూ..లు అప్పు చేశారని, అసలు వడ్డీ కలిపి లక్ష 40 వేల కోట్ల రూ.లు కడుతున్నట్లు తెలిపారు. ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల లోపు రైతు రుణాలు మాఫీ చేసినట్లు తెలిపారు.చిన్న చిన్న పొరపాట్ల వలన కొన్ని మిగిలినట్లు తెలిపారు. కె.సి.అర్ రెండవ సారి అధికారం లో లక్ష రుణ మాఫీ చేస్తామని, చివరి సం.లో అర కొరగా చేశారని అన్నారు రాష్ట్రం అప్పుల ఊబిలో లేకుంటే మరిన్ని సంక్షేమ పథకాలను అమల్లోకి తేచ్చేవాళ్ళం. గతంలో చేసిన అప్పులు రాష్ట్రానికి శాపంగా మారాయని అన్నారు ధనిక రాష్ట్రాన్ని పేద రాష్ట్రంగా

మిగతా 2లో

రాజీవ్ యువవికాసం

# దరఖాస్తుల పరిశీలన పకడ్బందీగా చేయాలి

## - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజీవ్ యువవికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా నిర్వహించి అర్హులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ తో కలిసి ఆదేశించారు. ఎంపీడీవోలు, బ్యాంకర్లతో కలెక్టర్ రాజీవ్ యువ వికాసం పథకం అమలు, అర్హుల ఎంపికపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో దరఖాస్తులను ఎంపీడీవోలు, బ్యాంకు అధికారులు పరస్పర సమన్వయంతో పరిశీలించాలన్నారు. మొదటి ప్రాధాన్యతగా మహిళలు, వికలాంగులను, లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని సూచించారు. లబ్ధిదారులకు రుణం మంజూరు చేసే ముందు ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాలు తెరిపించాలన్నారు. ఒకే గ్రామంలో ఎక్కువమంది ఒకే రకమైన యూనిట్లు పెట్టే పరిస్థితి లేకుండా చూడాలన్నారు. దీనివల్ల వ్యాపారంలో పోటీ పెరిగి నష్టాలు వస్తాయన్నారు. సరైన లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలన్నారు. వయస్సు, కులం, ఆదాయం, ఇతర ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని ఆమె సూచించారు. ఎంపికైన యూనిట్లకు సంబంధించిన గ్రౌండింగ్ పూర్తయిందో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, ఏవైనా సందేహాలుంటే వెంటనే పై అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ నెల 25 వరకు అర్హుల జాబితాను సిద్ధం చేసి ఉంచాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి, డీఆర్డీవో మొగులప్ప, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, మైనార్టీ సంక్షేమ అధికారి ఎం.ఏ. రషీద్, ఇండస్ట్రీస్ జీఎం భరత్ రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ విజయ్ కుమార్, అన్ని మండలాల ఎంపీడీవోలు, బ్యాంకర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మే 5 తేదీలోపు ఇందిరమ్మ ఇళ్ల తుది జాబితాను సిద్ధం చేయాలి

## - కలెక్టర్ల వీసీలో రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి మే 5 లోపు లబ్ధిదారుల తుది జాబితా సిద్ధం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుండి రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి చట్టం అవగాహన సదస్సు పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వివరిస్తూ నియోజక వర్గాల వారిగా ఇందిరమ్మ కమిటీలు సిఫారసు చేసే లబ్ధిదారుల జాబితాను స్పెషల్ ఆఫీసర్ ద్వారా క్షేత్రస్థాయిలో స్క్రూటినీ చేసి జాబితాను ఇంచార్జ్ మంత్రి సంతకంతో తుది జాబితా రూపొందించి నిర్మాణాలు గ్రౌండింగ్

మిగతా 2లో




## కేజీబీవీ జిల్లా టాపర్ శ్రావణి



**చారకొండ : మేజర్ న్యూస్ :** ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సర పరీక్ష ఫలితాలు మంగళవారం వెలువడ్డాయి. మండల కేంద్రంలోని కేజీబీవీ కళాశాలలో ఇం డియట్ బైపీసీ రెండవ పరీక్ష పలితాల్లో ఎం. శ్రావణి 1000 మార్కులకు గాను 975 సాధించి జిల్లా కేజీబీవీ కళాశాల్లో మొదటి స్థానంలో నిలిచింది. అదేవిధంగా మొదటి సం. రం బైపీసీలో ఎ. లావణ్య 440 మార్కులకు గాను 429 సాధించిందని కేజీబీవీ కళాశాల ఎస్వో మంజుల పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 55 శాతం, రెం సంవత్సరంలో 71 శాత ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. ఈసందరర్భంగా శ్రావణి, లావణ్యను కళాశాల టీచర్లు అభినందించారు.

## ఇంటర్‌లో సత్తా చాటిన ధన్వాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అదిక మార్కులు తెచ్చి రికార్డు సృష్టించారు. వీరిని కళాశాల ప్రిన్సిపల్ అబ్దుల్ ముజీబ్ హర్షం వ్యక్తం చేశారు.

## ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ ర్యాంక్ సాధించిన ఆంజనేయులు



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలోని తిప్పారెడ్డి పల్లి గ్రామానికి చెందిన గోకమోళ్ల ఆంజనేయులు మంగళవారం విడుదల చేసిన సివిల్స్ ఫైనల్ ఫలితాల్లో 934 ర్యాంకు సాధించి ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ సాధించారు.నిరుపేద కుటుంబంలో పుట్టిన ఆంజనేయులు కష్టపడి చదివి ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ ర్యాంకు సాధించడం పట్ల తిప్పారెడ్డిపల్లి గ్రామస్తులతో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఆంజనేయులు గ్రామంలోని యువతకు ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు.

## చెల్లింపు చట్టం ప్రకారం వేతనాలు ఇవ్వాలి



**మద్దూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మిషన్ భగీరథలో పనిచేస్తున్న 18 వేల మంది కార్మికులకు వేతన చెల్లింపు చట్టం 1936 ప్రకారం వేతనాలు చెల్లించాలని మంగళవారం మద్దూరు తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి నీరు అందించే మిషన్ భగీరథ పథకం విజయవంతం కావడంలో అధికారులతో పాటు అందులో పని చేసే కార్మికుల శ్రమ కూడా ఉందని, కావున తమను కూడా ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కార్మికుల నిరంతర శ్రమ వల్లే మిషన్ భగీరథ పథకానికి అనేక అవార్డులు రివార్డులు వచ్చాయని, అలాంటి మాకు ప్రావిడెంట్ ఫండ్ తో పాటు ప్రతివారం ఒక ఒకరోజు సెలవు, ఉద్యోగులకు కల్పించే ఇతర అలవెన్స్ లు కల్పించాలన్నారు.

## కాలనీవాసులకు ఆటంకం లేకుండా పరిష్కారం చేస్తా : మున్సిపల్ కమిషనర్ రవిబాబు



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీ లోని నాల్గవ వార్డులో కుమ్మరి కుండల తయారీ వల్ల ఇబ్బందులు కలుగకుండా పరిష్కారం చేస్తానని పురపాలక కమిషనర్ రవిబాబు హామీ ఇచ్చారు. మంగళవారం పట్టణంలోని నాల్గవ వార్డులో కుమ్మరి కుండల తయారీ చేస్తున్న ప్రాంతాన్ని పురపాలక కమిషనర్, సిబ్బంది పరిశీలించారు. కాలనీవాసుల ఫిర్యాదు మేరకు కుమ్మరి కుండల తయారీ ప్రాంతంలో కాలనీవాసులకు అనేక రోగాల బారిన పడుతున్నామని ఫిర్యాదు మేరకు పరిశీలించారు. చుట్టుపక్కల కాలనీవాసుల ఇబ్బందులను, ఆరోగ్య సమస్యలను కాలనీవాసులతో రవిబాబు తెలుసుకున్నారు. కుమ్మరి కులస్తులతో సమావేశమై సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిస్సార్, తౌఫిక్, అయూబ్, షేక్ బాషా, ఆరిఫ్, దస్తగీర్, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు



**మహబూబ్నగర్ మేజర్ న్యూస్ :** మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ మొదటి రెండవ సంవత్సరం 2025 పరీక్ష ఫలితాల్లో ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత విజయం సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ 470 మార్కులకు గాను విభాగంలో ఈ వైష్ణవి 468 మార్కులు, ఎం ఉపేంద్ర 468, ఎం విజయలక్ష్మి 467, డి గణేష్ 467 ,పి అక్షిత రెడ్డి 467 ,జి సాయి చరణ్ 467, డి కీర్తి 466, భువనేష్ 466, అయిషా తహరీన్ 466, డి హర్షిత 466, కే వర్షిని 466, రషీద్ 466, ఆర్ విశాల్ 466 ,కే శోభారాణి 466, ఎం నవీన్ కుమార్ 466, పి శ్రీ నితిన్ 466, త్రిష 466 మార్కులు సాధించారు . బైపిసి మొదటి సంవత్సరం విభాగంలో 440 లకు గాను నెక్కొండ హాసిని 436, కే వైష్ణవి 436, పి సుప్రజ 435, మార్కులు సాధించారు. ఎంపీసీ ద్వితీయ విభాగంలో 1000 మార్కులకు ఏ. అక్షిత 994 ,అమోఘ 993 ,ఎం భవిత 992, డి శివజ్యోతి 992, తమీమా ఫాతిమా 992, ఎస్ వర్షిత్ గౌడ్ 992, మార్కులను సాధించారు .జీమ్ కౌసర్ 991 జైన్ బీన్ మహమ్మద్ 990, మూడవత్ భూమిక 990 మార్కులను సాధించారు. బైపిసి ద్వితీయ సంవత్సరం విభాగంలో 1000 మార్కులకు గాను ఏ అక్షిత 994 ,అజీమ్ కౌసర్ 991, జైన్ బీన్ మహమ్మద్ 990 , మూడవత భూమిక 990 మార్కుల సాధించారు. ఎంపీసీ , బైపిసి మొదటి సంవత్సరము బైపిసి మొదటి సంవత్సర విభాగంలో 400 మార్కులకు పైగా సాధించిన వారు 514 విద్యార్థులు, ఎంపీసీ, బైపిసి రెండవ రెండవ సంవత్సరం విభాగంలో 900 మార్కులకు పైగా సాధించిన వారి సంఖ్య 412 మంది విద్యార్థులు. అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థి బృందానికి, ఫలితాలకు అహర్నిశలు కృషిచేసిన అధ్యాపక బృందానికి సహకరించిన తల్లిదండ్రులకు ప్రతిభ కళాశాల సలహాదారులు కే మంజులాదేవి, వి లక్ష్మారెడ్డి, కె విష్ణువర్ధన్ రెడ్డి ,కే జనార్దన్ రెడ్డి ,జి వెంకటేశ్వర్ రెడ్డి, మరియు ప్రిన్సిపాల్ ఎస్ వెంకటరామయ్య, ఎం.కృష్ణయ్య , ఎస్.వెంకటరెడ్డి లు అభినందనలు తెలిపారు.

# రజతోత్సవ సభతో కాంగ్రెస్ ఉనికి కోల్పోవడం ఖాయం

## - గ్రామరజతోత్సవ సన్నాహక సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఏప్రిల్ 27న వరంగల్ నందు జరగబోవు రజతోత్సవ సభకు సమాయత్తం చేయడం కోసం జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనివిని ఎరుగని రీతిలో రజతోత్సవ సభకు ప్రజలు నాయకులు కార్యకర్తలు కదులుతున్నారని భారత రాజకీయ చరిత్రలో ఈ సభ చారిత్రాత్మక అవుతుంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను తమ మాయమాటలతో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి డబ్బుల సంచులు ఢిల్లీకి తరలించడం పనిగా పెట్టుకున్నారు అని ప్రజాసంక్షేమం గాలికి వదిలేసి ప్రజలను హరిగోసా పడుతున్నారని స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని శ్రీధర్ విమర్శించారు. నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో నియోజకవర్గ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని కె.సి.ఆర్ గారికి అండగా నిలుస్తారని అన్నారు. కార్యక్రమం లో మాణిక్యం రాము గర్గాం వెంకటయ్య నీలేష్ బీసం వెంకటయ్య నరసింహ లక్ష్మణ్ గౌడ్ రామన్ గౌడ్నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పోల్గొన్నారు.

## మే 5 తేదీలోపు ఇందిరమ్మ ఇళ్ల తుది జాబితాను సిద్ధం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

అయ్యే విధంగా చూడాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు 400 నుండి 600 చదరపు ఫీట్లలో నిర్మించుకోవాలని అంతకంటే ఎక్కువ స్థలంలో నిర్మిస్తే డబ్బులు మంజూరు చేయబడవని వివరించారు. నిర్మాణ పనులు జరిగేకొద్ది ప్రతి సోమవారం యం.బి. అప్లోడ్ చేస్తే అదేరోజు సాయంత్రం లోపు లబ్ధిదారుని ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా భూ భారతి చట్టం 2025 పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్.ఆర్.ఎస్ పై మాట్లాడుతూ ప్రభుత్వం ఏప్రిల్ 30 వరకు తుది గడువు ఇచ్చిందని, ఎట్టి పరిస్థితుల్లోనూ మరోమారు ఎల్.ఆర్.ఎస్. గడువు పెంచదని అందువల్ల గడువులోపు ఎల్.ఆర్.ఎస్ పూర్తి క్రమబద్దీకరణ పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో ఒక పూర్తి నియోజకవర్గం, మరో 3 పార్ట్ నియోజకవర్గాలు ఉన్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితా ఇందిరమ్మ కమిటీల నుంచి తీసుకొని ప్రత్యేక అధికారుల ద్వారా స్క్రూటినీ చేయించి శాసన సభ్యులు/మంత్రి ఆమోదంతో తుది జాబితా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పైలెట్ ప్రాజెక్ట్ గా ప్రారంభించిన గ్రామాల్లో ఇప్పటి వరకు 406 ఇళ్ళు గ్రౌండింగ్ అయ్యాయని, వాటిలో 80 మంది లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు జిల్లాలో ఇసుక ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎల్.ఆర్.ఎస్. సైతం పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, హౌసింగ్ పి.డి. పర్వతాలు, డి. ఈ. హౌసింగ్ విఠోభ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికె భూ భారతి

(మొదటిపేజీ తరువాయి)

చేసిన ఘనత కె.సి.ఆర్ కే దక్కుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణ మాఫీ,500 రూ.లకు గ్యాస్ సబ్సిడీ, మహిళలకు ఆర్.టి.సి లో ఉచిత ప్రయాణం,200 లోపు విద్యుత్ వినియోగించిన పేదలకు జీరో బిల్లు ఆరు గ్యారెంటీ లు తదితర పథకాలు అమలు చేస్తున్న ట్లు తెలిపారు.

● సన్న బియ్యం పండించిన రైతులకు క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ వానాకాలం లో అంద చేసినట్లు తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల కు 170 కోట్ల రూ.లు కేటాయించినట్లు తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో చేయలేని పనులను మేము ఒక సంవత్సరంలో అమలు చేశామని తెలిపారు. మిగతా సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా ప్రజల చెంతకు తెస్తామని అన్నారు. ఎన్నికల్లో ఇంటింటికి వెళ్లి ఓటు అడిగినట్లు, అదేవిధంగా సంక్షేమ పథకాలపై ప్రతి గ్రామం లో కుటుంబ సభ్యుల దగ్గరికి వెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. సంస్కృతి అంటే మన జీవన విధానం అని అనేక మంది రోగాల బారిన పడి ఆసుపత్రులలో డబ్బులు ఖర్చు చేస్తున్నట్లు,సాంప్రదాయంగా వచ్చిన అలవాట్లు ప్రకారం ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని అన్నారు. దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధు సూదన్ రెడ్డి మాట్లాడుతూ ధరణి మహమ్మారి వల్ల రైతులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఎంతోమంది భూ సమస్యలకు పరిష్కారం దొరకక రెవిన్యూ ఆఫీసులో చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. 18 రాష్ట్రాలలో ఉన్న రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. ప్రజలందరికీ అనుకూలమైన అంశాలను భూభారతి చట్టంలో పొందుపరచడం జరిగిందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ధరణి తీసుకువెళ్లి బంగాళాఖాతంలో కలిపినట్లు తెలిపారు. ధరణిఅడ్డం పెట్టుకొని గత ప్రభుత్వంలో నాయకు లు తమకు అనుకూలంగా చేసుకొని భూకబ్జాలకు తెర లేపారని తెలిపారు

●రాబోయే రోజుల్లో గత ప్రభుత్వం లో నేతలకు కబ్జాల వివరాలను వెల్లడించనున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా తహసీల్దార్ మీ సమస్యలను పరిష్కరించే విధంగా భూభారతిలో వెసులుబాటు ఉందని అన్నారు. గతంలో ఇప్పుడు గ్రామ పాలన అధికారులు లేరని తెలిపారు. వీఆర్వో వ్యవస్థను రద్దు చేసారని అన్నారు.గ్రామ పరిపాలన అధికారులను నియమించి రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేస్తామని అన్నారు. దానివల్ల గ్రామస్థాయిలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. రైతుల సమస్యలను గ్రామాల్లో అక్కడికక్కడే పరిష్కారం చేస్తామని అన్నారు. భవిష్యత్తులో మరో వందేళ్ల ఎలాంటి ఇబ్బంది కలగకుండా భూభారత్ చట్టాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు. వారసత్వ హక్కులకు అందరికీ సమానంగా శాశ్వత పరిష్కారం దొరకనుందని అన్నారు. చాలా సమస్యలు అధికారుల ద్వారా పరిష్కారం అవుతాయని అన్నారు. రైతు పక్షపాతిగా రాష్ట్ర ముఖ్యమంత్రి గొప్ప నిర్ణయం తీసుకుని భూ భారతి చట్టం ప్రారంభించారని అన్నారు

●ఇచ్చిన హామీల్లో భాగంగా ఒక్కొక్కటి నెరవేరుస్తున్నట్లు తెలిపారు. భూత్పూర్ మండలంలో రెండు లక్షల లోపు రుణాలకు సంబంధించి 40 కోట్ల 60 లక్షల రూపాయలు 5200 మంది రైతులకు రుణమాఫీ జరిగిందని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారమే సన్న ఒడ్లకు మద్దతు ధర తో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అంద చేసినట్లు తెలిపారు.మండలం లో వానాకాలం లో 3 కోట్ల రూ.లు బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు.రైతు భరోసా కింద ఇప్పటికే 11 కోట్ల రూ.లు జమ చేసినట్లు తెలిపారు .యాదంగి లో 12 కొనుగోలు కేంద్రాలు తెరచినట్లు,రైతు దగ్గర నుండి ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారం జరిగేలా భూ భారతి చట్టం రూపొందించినట్లు తెలిపారు.సాధా బైనామా లకు పరిష్కారం లభిస్తుందని అన్నారు.వారసత్వ భూములు 30 రోజుల్లోగా విచారించి పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు.తహశీల్దార్ వద్ద పరిష్కారం లభించకుంటే ఆర్.డి. ఓ,కలెక్టర్,సి.సి.ఎల్. ఏ వద్ద అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు.ప్రతి భూమి రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే చేసి మ్యాప్ తయారు చేసి పాస్ పుస్తకంలో పొందుపరచనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,ఆర్.డి. ఓ నవీన్,మండల ప్రత్యేక అధికారి వేణు గోపాల్, తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## చెంచు ప్రగతి సేవా కేంద్రాలకు వ్యవసాయ పరికరాల పంపిణీ

### - కోనేరు సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ పెద్దులయ్య




**లింగాల, మేజర్ న్యూస్:** కోనేరు సంస్థ ఆధ్వర్యంలో లింగాల మండలంలోని కొత్తకుంటపల్లి, అవుసలికుంట, వద్దే రాయవరం, బల్మూరు మండలంలోని అంబగిరి గ్రామంలోని ఆదివాసి చెంచు గిరిజన రైతులకు చెంచు ప్రగతి సేవా కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి అవసరమైన వ్యవసాయ పరికరాలను అందుబాటులో ఉంచినట్లు సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ పెద్దులయ్య తెలిపారు. అంతేకాకుండా చెంచు గిరిజన రైతులు ఎలాంటి వాణిజ్య పంటలు సాగు చేయకుండా కేవలం ఆహార ధాన్యాల పంటలు సాగు చేయాలని అవసరమైన వారికి ఆహార ధాన్యాల పంటల విత్తనాలు మరియు కూరగాయల విత్తనాలను కూడా అందించనున్నట్లు ఆయన తెలిపారు. అటవీ ఫలసాయ సేకరణకు, తేనె సేకరణకు అవసరమైన పరికరాలను కూడా అందించినట్లు తెలిపారు. ఆదివాసి చెంచు గిరిజనులు వ్యవసాయపరంగా ఇతరులపై ఆధార పడకుండా చెంచు ప్రగతి సేవా కేంద్రాల ద్వారా అన్ని రకాల పనిముట్లను పూర్తిస్థాయిలో ఉపయోగించుకొని ఆర్థికంగా ఆరోగ్యంగా ఉండాలన్నారు.

## బాల సదన్ను సందర్శించిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఇందిర



**పాలమూరు మేజర్ న్యూస్:** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డి. ఇందిర మంగళవారం జిల్లా కేంద్రంలోని చిల్డ్రన్ హోమ్, స్టేట్ హోమ్, శిశుగృహను సందర్శించారు. వసతి సౌకర్యాలను పరిశీలించారు. అందుతున్న సదుపాయాలపై చిన్నారులను అడిగి తెలుసుకున్నారు. నల్స చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ చిల్డ్రన్ అండ్ దేర్ ప్రొటక్షన్ స్కీమ్ 2024 పై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. బాలల హక్కులు, బాల్య వివాహాలు, పోక్సో యాక్ట్,లీగల్ సర్వీసెస్ యాక్ట్ లను వివరించారు. సమస్య లు వుంటే జిల్లా న్యాయ సేవా అధికార సంస్థను సంప్రదించాలని సూచించారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**కృష్ణ మేజర్న్యూస్:** మండలంలోని హిందూపూర్, కుసుమూర్తి గ్రామాలలో ఎఫ్ఎండీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వెసినట్లు పశు వైద్యాధికారి రమణ సిద్దార్థ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పశువులు వ్యాధుల బారినపడకుండా ముందస్తుగా గాలికుంటూ వ్యాధి నివారణకు టీకాల ఒక్కటే మార్గమని పశు వైద్యాధికారి తెలిపారు. ఆనంతరం 75 పశువులకు, 10 గేదెలకు నివారణ టీకాలు వేయడం జరిగిందని పేర్కొన్నారు. పశుపోషకులు తప్పకుండా గాలి కుంటు నివారణ టీకాలు వెయించాలని ఈ ఎఫ్ఎండీ కార్యక్రమాని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి కోరారు.

## ఈనెల 28న పెన్షనర్స్ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28న సోమవారం ఉదయం 10 గంటలకు శ్రీ కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్ లో జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎల్. మనోహర్ గౌడ్ అధ్యక్షతన మక్తల్ పెన్షనర్స్ సంఘం సౌజన్యంతో నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం, బి. భాస్కర్ మంగళవారము విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పెన్షనర్స్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు జి. దామోదర్ రెడ్డి, సి. చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని అధ్యక్షుడు బి.గోపాలం తెలిపారు. ఈ జిల్లా కార్యవర్గ సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు, 11 మండలాల కార్యవర్గ సభ్యులు, సభ్యులు 400 మంది హాజరవుతారని, వీరందరికీ మక్తల్ పెన్షనర్స్ సంఘం కోశాధికారి సిద్ధి లింగయ్య భోజన వసతి కల్పిస్తున్నారని బి.గోపాలం తెలిపారు. జిల్లా నలుమూలల నుండి పెన్షనర్స్ సంఘం సభ్యులందరూ అధిక సంఖ్యలో సకాలమునకు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,మన సంఘం మిత్రులందరికి సమాచారము ఇవ్వాలని అధ్యక్షుడు బి.గోపాలం కోరినారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి సూర్యప్రకాష్, కోశాధికారి సిద్ధి లింగయ్య ,ఉపాధ్యక్షుడు కిష్టయ్య గౌడ్ పాల్గొన్నారు.

## భూభారతి చట్టం రైతుల వరం వంటిది : నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి



**లింగాల మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూభారతి చట్టం రైతులకు వరం లాంటిదని, భూవివాదాల పరిష్కారానికి ఈచట్టం ఎంతగానో దోహదపడుతుందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. మంగళవారం లింగాలలో నిర్వహించిన రెవెన్యూ శాఖ భూభారతి చట్టం- 2025 అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతిగా వారి సమస్యలను పరిష్కరించేందుకు తెచ్చిన ఈ చట్టం రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. గతంలో ఉన్న ధరణి పోర్టల్తో రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయాల చుట్టూ రైతులు కాళ్లు అరిగేలా తిరిగారని, అధికారులు కూడా నిస్సహాయంగా ఉండిపోయారని గుర్తు చేశారు. ప్రభుత్వం అన్ని కోణాల్లో మేధోమధనం చేసిన తర్వాత రూపకల్పన చేసిన భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని శాశ్వత పరిష్కారం పొందాలని సూచించారు. గతంలో ఉన్న ధరణిలో జరిగిన లోపాలను సవరిస్తూ భూభారతి ద్వారా సరిచేసుకుని వెసులుబాటు ప్రభుత్వం రైతులు కల్పించిందన్నారు. సదాబైనామాలు, వారసత్వ, అసైన్డ్ ,వక్ఫ్, పోరంబోకు భూములలో ఉన్న లోపాలు సరి చేసుకోవచ్చని చెప్పారు.ఇకపై బ్యాంకు రుణాల కోసం వెళ్ళినప్పుడు భూమికి సంబంధించిన ఎలాంటి పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని భూభారతి పోటోలు పొందుపరిచిన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ మాట్లాడుతూ భూ వివాదాలను పరిష్కరించి, భూములపై రైతులకు పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం తెచ్చిన భూభారతి చట్టం ప్రతి రైతుకు మేలు జరుగుతుందని అన్నారు. క్షేత్రస్థాయిలో పరిష్కారం కాని సమస్యలు తహసిల్దార్, ఆర్డీవో, డిప్యూటీ కలెక్టర్, కలెక్టర్ వరకు ఆ తర్వాత సిసిఎల్ ద్వారా కూడా నిర్భయంగా వెళ్లి దరఖాస్తు చేసుకొని తమ భూములు రికార్డుల ప్రకారం సరిచూసుకోవచ్చని తెలిపారు. భూభారతి చట్టం అన్ని రకాలుగా భూ సమస్యలను పరిష్కరిస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాసరావు, తహసిల్దార్ తాసిల్దార్ పాండు నాయక్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏవో అనిల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, రాజు, కుర్వ శ్రీశైలం,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ,పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, నందిని, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కోస్గి మున్సిపల్ కార్యాలయం ఎదుట బాధితుల నిరసన

### - నిరసనలో పాల్గొన్నబిఆర్ఎస్ పార్టీ నాయకులు



**కోస్గి మేజర్ న్యూస్ :** కోస్గి మునిసిపాలిటీ పరిధిలో సయ్యద్ పహాడ్ దర్గా నుండి రామాలయం వరకు రోడ్డు విస్తరణ పనులలో భాగంగా ఇండ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని బిఆర్ యస్ పార్టీ నాయకులు వెంకట్ నర్సింలు, కోనేరు సాయప్ప డిమాండ్ చేశారు. మంగళవారం బాధితులతో కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజక వర్గం ఆయన కూడా అభివృద్ధి జరగడం లేదని అన్నారు. కోస్గి పట్టణంలో రోడ్ల మధ్యలో వాహనాలు ఇరుక్కుని ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని అన్నారు.ఇళ్లు కూల్చుకుని నష్టపోయిన నిరుపేద బాధిత కుటుంబాలకు నష్టపరిహారం ఇప్పించడానికి అధికార పార్టీ నాయకులు బాధితులకు సహకరించడం లేదని వాపోయారు. రోడ్డు విస్తరణ పనులు పూర్తి కాకా వాహనదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఊరడమ్మా దేవాలయం వరకు ఇరుకు రహదారి తో ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు.అధికార పార్టీ పెద్దలు స్పందించి బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మున్సిపల్ ఇంచార్జ్ మేనేజర్ శ్రీదేవికి వినతి పత్రం అందించారు.ఈసందర్భంగా బాధిత కుటుంబాల సభ్యులు నెల్లి రమేష్,కరీమా,రెజీనా, మైబు, కాజా, గుముడాల కిష్టయ్య, అనిల్, కండేటి వెంకట్ రాములు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం -జడ్పిసీ ఇ ఓ శైలజ



**నారాయణపేటటౌన్ మేజర్న్యూస్:** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అంకితభావంతో కృషి చేద్దామని సీ ఇ ఓ శైలజ అన్నారు నారాయణపేట జిల్లా కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ సింగారం లొ నారాయణపేట ఐ సి డి ఎస్ ప్రజాక్ట్ ఆధ్వర్యంలో జరిగిన పోషన్ పక్షం సంబరాలు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు నారాయణపేట ప్రజాక్ట్ లోని అంగన్ వాడి టీచర్లు మంగళవారం పోషణ పక్వాడ్, పోషణ పక్షంలో భాగంగా తల్లులకు పౌష్టికాహారం చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ వెంకటమ్మ మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందించే సేవలను గర్భిణీ, బాలింతలు, తల్లులు వినియోగించుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనానికి సంపూర్ణ పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని వివరించారు. పిల్లల ఎదుగుదలకు పోషక విలువలతో కలిగిన ఆహారం తీసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యాధి నిరోధక టీకాలు, తక్కువ బరువు ఉన్న పిల్లలు లోపపోషణ లేకుండా శ్రద్ధ కనబర్చాలని అన్నారు. అంగన్ వాడి కేంద్రాల్లో ఆదించే పూర్వ ప్రాథమిక విద్య గురించి తల్లులకు పరిపూర్ణ అవగాహన కల్పించారు. పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించాలని, సంభాషణ, ఆట, కథ ద్వారా పిల్లలకు మానసిక మేధో వికాసం పెరుగుతుందని తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రసన చేయడం జరిగిందని వెల్లడించారు. ఎత్తు, బరువు, జబ్బ చుట్టు కొలత తీసుకోవాలని సీడీపీఓ వెంకటమ్మ సూచించారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్ ఓ జయ డిప్యూటీ డి ఎం ఎహెచ్ ఓ శైలజ సీడీ పీ ఓ వెంకటమ్మ మెడికల్ ఆఫిసర్ ప్రభావతి సూపర్ వేజర్ లు సరోజ శ్రీ లత రాజేశ్వరి గీత అంగన్ వాడి టీచర్లు గర్భిణీ బాలింత లు పాలుగోన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలనీ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్ అన్నారు.మంగళవారం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ గారైన సీనియర్ సివిల్ జడ్జి శ్రీ విన్ ద్యా నాయక్ ఆదేశాల మేరకు చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ కే లక్ష్మీపతి గౌడ్ అధ్యక్షతన ఔసులోనీపల్లి, పెద్దజత్రం గ్రామలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ కె సురేష్ హాజరు కావడం జరిగినది . ఈ సందర్భంగా చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ కే లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన పౌరులకు న్యాయ సేవాధికారి సంస్థ ద్వారా రెండు ఉచిత న్యాయ సేవలు అందించడం జరుగుతుందని అవి ఏమనగా ఉచితంగా న్యాయవాదిని నియమించుకునే ఏర్పాటు ఎటువంటి క్రిమినల్ కేసైనా ఎటువంటి ఫీజు 6చెల్లించకుండా ఉచితంగా న్యాయవాదిని నియమించుకుని అట్టి కేసును వాదించుకునే అవకాశం ప్రస్తుతం మనకు అందుబాటులో ఉందని తెలియజేశారు దానితోపాటు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీమతి నాగేశ్వరి మాట్లాడుతూ 15100 ఈ నంబరు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ యొక్క టోల్ ఫ్రీ నెంబర్ దీనికి ఎప్పుడైనా గానీ ఫోన్ చేసి ఉచితంగా న్యాయ సహాయము గాని న్యాయ సలహాలు గానీ పొందవచ్చని తెలియజేశారు దానితోపాటు వికలాంగులకు ఉపాధి అవకాశాలకు కావలసిన సమాచారం కోసం కూడా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని ఈ సందర్భంగా ఈ సేవలు వినియోగించుకోగలరని తెలియజేశారు ఈ సమావేశంలో ముఖ్యఅయ తిథిగా పాల్గొన్న కే సురేష్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాట్లాడుతూ ప్రజలకు ఉన్న ప్రాథమిక హక్కులు ప్రాథమిక విధులు వాటి యొక్క ఆచరణ విధానాల గురించి తెలియజేసి వాటిని ఏరకంగా మనము వాడుకోవచ్చని విషయాల గురించి తెలియజేశారు ఈ సమావేశంలో జిల్లా వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షులు బాలరాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తాము కొనే ప్రతి ఒక్క వస్తువుకు రసీదు తీసుకోవాలని ఒకవేళ తీసుకున్న వస్తువు సరిగ్గా పని చేయకపోతే వినియోగదారుల సంఘం లో కేసు వేసి నష్టపరిహారం పొందవచ్చని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీ. తిరుపతయ్య గారు మరియు శ్రవణ్ కుమార్ గారు పాల్గొని బాల్య వివాహల వల్ల కలిగే నష్టం గురించి వివరించారు.ఇట్టి కార్యక్రమం లో హాజమ్మ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
23 ఏప్రిల్ 2025

## జిల్లా ఫస్టు ర్యాంక్ సాధించిన వెంకటేష్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి రంగాపూర్ గ్రామానికి చెందిన వెంకటేష్ హెచ్ ఈ సి సెకండియర్ విభాగంలో 924 మార్కులతో జిల్లా ఫస్టు ర్యాంకు సాధించాడని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రామి రెడ్డి, హిస్టరీ లెక్చరర్ సదానందం గౌడ్ తెలిపారు, క్రమశిక్షణ , పట్టుదల, అంకితభావంతో చదువుకొని జిల్లా ఫస్టు ర్యాంక్ సాధించిన వెంకటేష్ ను అభినందించారు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## మండల విద్యార్థికి రాష్ట్ర స్థాయి మూడవ స్థానం



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో ఉప్పునూ%శీ%తల మండల%శీ% పెనిమిళ్ళ గ్రామానికి చెందిన జాల సత్యయ్య కుమారుడు జాల సాయి యాదవ్ ఎంపీసీ గ్రూప్ లో 470 కి గాను 466 మార్కులు, రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంక్ సాధించారని ,అతను చదువుతున్న శ్రీ ఆకాష్ జూనియర్ కళాశాల , చంపపేట రసాయన శాస్త్ర అధ్యాపకులు కాసం కార్తీక్ తెలిపారు. రాష్ట్ర స్థాయి మార్కులు సాధించటం పట్ల కళాశాల ప్రిన్సిపల్ రాజేందర్ రెడ్డి , అధ్యాపకులు రంగారెడ్డి , మండల నాయకులు, గ్రామ ప్రజలు అభినందించారు.

## ఇంటర్లో మెరిసిన పేదింటి విద్యా కుసుమం



**కోస్గి మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో పేదింటి విద్యా కుసుమం విరబూసింది. ఇయర్ మొదటి సంవత్సరం ఫలితాలలో కోస్గికి చెందిన మూలింటి సాత్విక్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకును సాధించారు. కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ (కాడ,)ద్వారా కళాశాల ఫీజులో ఆర్థిక సహాయం చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామని విద్యార్థి తల్లిదండ్రులు మూలింటి శంకర్,నవనీత ఈ సందర్భంగా తెలిపారు.

## ఇంటర్ మొదటి సంవత్సరం గురుకుల విద్యార్థులు టాపర్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడి యట్ పరీక్ష ఫలితాల్లో మండల పరిధిలోని బుద్దారం గురుకుల పాఠశాలకు చెందిన ఇంటర్ ఇద్దరు విద్యార్థులు టాపర్ గా మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఆరోగ్యం తెలిపారు ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎం పల్లవి 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించిందని పి నందిని 470 మార్కులకు 467 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు %ఙు%శృతి 4 64 ,%వీ% శృతి463 శైలజ 462 పి చందన 461 మార్కులు సాధించాలని బైపిసి మొదటి సంవత్సరంలోలో హెచ్ అఖిల 433 జి శృతి 431 సి మమత 425 వి గౌరీ 423 మార్కులు సాధించారని ఇంటర్ రెండవ సంవత్సరం ఎంపీసీ శిల్ప మాధురి 986 స్నేహ 983 జి సుగుణ 979 అంకిత 970 మారుతి సాధించారు బైపిసి జి భవాని 976 బి నందిని 953 బి జ్యోతి 948 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

## జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలకు నలుగురు విద్యార్థులు ఎంపిక



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మహారాష్ట్ర రాష్ట్రంలోని కొలహాపూర్ పట్టణంలో ఏప్రిల్ 25వ తేదీ నుండి 29వ తేదీ వరకు జరుగు జాతీయ స్థాయి ఫుట్బాల్ పోటీలకు గోపాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నలుగురు విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని హెచ్ఎం రాందేవ్ రెడ్డి ఫిజికల్ టీచర్ సురేందర్ రెడ్డి లో తెలిపారు ఫిబ్రవరి నెలలో వనపర్తి పట్టణంలో జరిగినటువంటి రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు ఎంపికైన విద్యార్థులు బాబు ఓంకార్ మాధవి లావణ్య ఎంపికయ్యారని ఉపాధ్యాయ బృందం సీనియర్ క్రీడాకారులు విద్యార్థులను అభినందించారు.

# చంద్రాయన్‌పల్లిలో ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం



**చారకొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చంద్రాయన్ పల్లి లో వీరాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం ఆలయ చైర్మన్ సందడి సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా బ్యాండు మేళాల నడుమ నిర్వహించారు. సీతారామచంద్రస్వామి కళ్యాణానికి తహసిల్దార్ సునీత ముఖ్య అతిథులుగా హాజరై కళ్యాణ తిలకించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని కనులార తిలకించారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ వీరాంజనేయ దేవస్థాన కమిటీ చైర్మన్ సందడి సీతారాం రెడ్డి, మాజీ సర్పంచ్ బాధగోని సాంబయ్య గౌడ్, గంగిడి శ్రీనివాస్ రెడ్డి, కొండల్ ,శేఖర్ రెడ్డి, రామ్ రెడ్డి ,రామకృష్ణ, వెంకటయ్య, గ్రామ ప్రజలు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు రోల్ మోడల్ గా ఉండాలి : జిల్లా అడిషనల్ కలెక్టర్



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్‌బాడీ) నర్సింగరావు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్ర మైనదని ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులకు సమాజానికి రోల్ మోడల్ గా ఉండాలని తెలిపారు. పాఠశాల సందర్శనలో భాగంగా ఇటీవల ఏర్పాటుచేసిన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను ,సైన్స్ లాబరేటరీను ,మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును , లైబ్రరీని, %బాశా ాాx ాారాదీ% కంప్యూటర్ ల్యాబ్ ను ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తయారు చేసిన వివిధ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను పరిశీలించారు. అదేవిధంగా మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా అసంపూర్తిగా మిగిలిపోయిన పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సంభాషిస్తూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే వరకు విద్యార్థి దశలో కసి ,పట్టుదలతో చదవాలని కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ని శాలువా, చిరు జ్ఞాపికను అందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి సుజాత, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి , సుజాత ,శుభ,వరలక్ష్మి, నాగేశ్వరరావు ,లోకేశ్వరి, ప్రదీప్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

**- తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డా "మంత్రి నర్సింహయ్య**



**మహబూబ్నగర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత సంఘాల్లో చురుకుగా పనిచేస్తూ దళిత సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న వారికి డాక్టర్ అంబేద్కర్ జయంతి, డాక్టర్ బాబు జగ్జీవన్ జయంతి ఉత్సవాల సందర్భంగా దళిత రత్న అవార్డులను ప్రతి సంవత్సరం ప్రధానం చేస్తుంటారు. 2025 సంవత్సరం గాను తెలంగాణ మాల మహానాడు వనపర్తి జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి మద్దిలేటి, మహబూబ్నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడం వెంకటేష్, మహబూబ్నగర్ జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల శ్యాంసుందర్ లకు దళిత రత్న అవార్డులు రావడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో నిరంతరం దళిత సమస్యలపై పోరాటం చేస్తూ, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ, దళితులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి దళిత బిడ్డకు అందే విధంగా కృషి చేస్తూ ఎక్కడ దళితులపై దాడులు జరిగిన బాధితుల పక్షాన నిలబడి బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తూ నిరంతరం దళితుల యొక్క ఆత్మగౌరవ పోరాటంలో వారు చేసిన త్యాగాలకు గుర్తింపు గానే దళిత రత్న అవార్డులు రావడం జరిగిందని గుర్తు చేశారు. ఇకపై మరింత బాధ్యతయుతంగా పనిచేస్తూ జాతి ప్రయోజనాల కోసం కృషిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ ,ఈ అవార్డు రావడానికి కృషిచేసిన తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు డా"మంత్రి నర్సింహయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ దళిత రత్న అవార్డులు రావడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఈ అవార్డుల ద్వారా మా మీద మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. మా ప్రాణం ఉన్నంతవరకు జాతి ప్రయోజనాల కోసం నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ ఏనుపోతుల కర్ణ,ఉమ్మడి మహబూబ్నగర్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మంగి చలపతి, ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కాడం రాఘవేందర్, సి హెచ్ ఓ రాముల నాయక్, సాతర్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖలో పని చేస్తున్న డైలీ వైస్ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

**- జీవో నెంబర్ 64 ను రద్దు చేయాలి. - జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు ఇవ్వాలి.**

**- 25న డైలీవెజ్ వర్కర్ల చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి**



**అచ్చంపేట మేనేజర్ న్యూస్ :** గిరిజన ఆశ్రమ పాఠశాలలో మరియు హాస్టల్ లలో, కళాశాల వసతి గృహాల్లో పని చేస్తున్న డైలీవెజ్ వర్కర్ల సమస్యలపై నాగర్ కర్నూలు జిల్లా డైలీ వేజ్ వర్కర్ల జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం అచ్చంపేట పట్టణంలోని ఆశ్రమ పాఠశాల దగ్గర జిల్లాస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సందర్భంగా వారు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్న డైలీ వేజ్ వర్కర్ అందరూ ఒకే గొడుగు కింద వచ్చే పని చేస్తూ డైలీ వేజ్ వర్కర్ల సమస్యలపై పోరాటము చేయాలని, కోరుతూ ఏ ఒక్కరికి సమస్య ఉన్న మీ తోడుగా మేము ఉంటామని నాయకులు మాత్రమే మాకు కావాలని, డైలీ వేజ్ వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గతంలో నాగర్కర్నూల్ జిల్లా డైలీవైజ్ వర్కర్లకు కలెక్టర్ గజిట్ ప్రకారము 13250 వేతనాలు ఇవ్వగా అదే కలెక్టర్ ప్రకారము ప్రస్తుతము 15060 రూపాయలు ఇవ్వవలసి ఉండగా జీవో నెంబర్ 64 ప్రకారం 11700 మాత్రమే ఇవ్వడము జరుగుతుందని. కావున జీవో నెంబర్ 64 రద్దు అయ్యే వరకు మనము సమస్యలపై సంబంధిత అధికారులకు మరియు ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రభుత్వానికి మన సమస్యలు తెలిసే విధంగా మన యొక్క కార్యచరణ నాగర్ కర్నూలు జిల్లా డైలీ వైస్ వర్కర్ల జేఏసీ నిర్ణయం చేయడం జరిగిందని. అదేవిధంగా ఏప్రిల్ 25న హైదరాబాదులో డైలీవెజ్ వర్కర్ల చలో హైదరాబాద్ కార్యక్రమానికి నాగర్ కర్నూలు జిల్లా నుంచి మనమందరము తరలి వెళ్లాలని నిర్ణయించారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం మాత్రమే జీతాలు ఇవ్వాలి అదే విధంగా గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల నెలకు వేతనాలు వచ్చే విధంగా పోరాడాలని జిల్లా కలెక్టర్ గజెక్షన్ ఆర్థిక శాఖ ఆమోదం తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా డైలీవెజ్ వర్కర్ జిల్లా అధ్యక్షులు మద్దెల సురేందర్, ప్రధాన కార్యదర్శి రాంజీ నాయక్,ఉపాధ్యక్షులు ఎల్లమ్మ,వసంత్ కుమార్, డివిజనల్ అధ్యక్షులు దామోదర్,ఎం అలివేలమ్మ, గౌరవ సలహాదారులు ఏం. లింగమ్మ, బాలకృష్ణ, చెన్నమ్మ, శారదా, యాదమ్మ, బాలకృష్ణ, ఏడుకొండలు, రామ్ లాల్, చిట్టెమ్మ,పద్మ, ఈటా,సునీత కాజాబీ,జానకి,లక్ష్మి,బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మైసమ్మ తల్లి బోనాల జాతర



**దామర గిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వత్తు గుండ్ల గ్రామంలో మంగళవారం గ్రామ దేవత మైసమ్మ తల్లి బోనాల పండుగ ఎంతో ఘనంగా అంగరంగా వైభవంగా జరుపుకున్నారు. గ్రామ ఆడపడుచులు పురవీధుల గుండా ఊరేగింపుగా డప్పుల మోతలతో,అమ్మవారికి బోనాలతో తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు ,యువకులు ,పెద్దమొత్తంలో పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాల మిన్న - ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ బషీర్ అహ్మద్




**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు సిపూర్, కల్వాల్ గ్రామాలలో మంగళవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బడిబాట కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మహమ్మద్ బషీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. సిపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్దన్ రెడ్డి, కల్వాల్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ తెగులు అంజమ్మ, సిపూర్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ చెన్నంగి మల్లేశ్వరి, ఉపాధ్యాయ బృందం, మరియు కల్వాల్, సిపూర్ గ్రామాల నాయకులు, గ్రామాల ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఉచిత కంటి పొర చికిత్సశిబిరం




**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామం లో శంకర నేత్రాలయ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఎనుముల రామచంద్రమ్మ నర్సింహారెడ్డి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరంలో నాలుగవ రోజు మంగళవారం 300 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. 45 మందికి ఆపరేషన్ కు రెఫర్ చేయగా 30 మందికి ఆపరేషన్లు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎనుముల రాజశేఖర్ రెడ్డి, వేమారెడ్డి రాము యాదవ్ పి వంశీ, బాబు రాఘవేందర్, శ్రీకాంత్, తిరుపతిఅనిల్, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ఎంఎ మండల సంఘం ఎన్నిక



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని గుడేబల్లూర్ మేరీ మెమోరియల్ పాఠశాలలో బడ్జెట్ ప్రైవేట్ పాఠశాల సంఘం (టీఆర్ఎస్ఎంఏ ) రాష్ట్ర, జిల్లా నాయకులు అధ్వర్యంలో ఉమ్మడి మండల సంఘం కమిటీని ఎన్నుకున్నారు. టీఆర్ఎస్ఎంఏ మండల సంఘం అధ్యక్షులుగా జకరయ్య, గౌరవ సలహాదారులుగా ప్రహ్లాద రెడ్డి, ఉపాధ్యక్షులుగా డాక్టర్ సురేష్ స్వామి, మధుసూదన్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంతాచారి, కార్యదర్శిగా డాక్టర్ కృష్ణయ్య, కోశాధికారిగా కృష్ణ,తిమ్మప్ప,గిరిధర్ ,గౌరవ న్యాయ సలహాదారులు నర్సిములు ,ఈసీ మెంబర్ శివరాజ్ పాటిల్ , సాంస్కృతిక క్రీడా అధికారి సత్యనారాయణ, భీమ్ రెడ్డి, బసవరాజు, మహిళా విభాగ విద్య ,స్వాతి వనిల శ్రీనివాస్,లను ఎన్నుకున్నారు. ఆనంతరం వారికి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి మండలాల ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్ లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో "రిషి" సంచలనం



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఇంటర్మీడియట్ ఫలితాలలో రిషి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అద్భుతమైన ఫలితాలు సాధించి పాలమూరు విద్యా ఖ్యాతిని పెంచినారు. ఈ సందర్భంగా రిషి జూనియర్ కళాశాల చైర్ పర్సన్ చంద్రకళ వెంకట్ మాట్లాడుతూ ,ఇంటర్ ఫలితాలలో తమ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించారని మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. తమ విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో మొదటి సంవత్సరం విభాగం నుంచి ఎంపీసీ నందు ఎం.భావన 468/470, 7 గురు విద్యార్థులకు 467/470 మార్కులు, బైపిసి నందు మలిహ కహేకశ 438/440, 3 గురు విద్యార్థులకు 437/440 మార్కులు, 3 గురు విద్యార్థులకు 436/440 మార్కులు సాధించారు. అలాగే రెండవ సంవత్సరం విభాగం నుండి ఎంపీసీ నందు టి.మేఘన 993/1000, 5 గురు విద్యార్థులకు 990/1000 పైగా మార్కులు, బైపిసి నందు మలిహ తహనియత్ 992/1000 మార్కులు, 5 గురు విద్యార్థులు 990/1000 పైగా మార్కులు సాధించారని కళాశాల యాజమాన్యం తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్ పర్సన్ చంద్రకళ వెంకట్ ,అకాడమిక్ చీఫ్ అడ్వైజర్ వెంకటయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ లక్ష్మారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డీన్ భూపాల్ రెడ్డి,ప్రిన్సిపల్ ప్రసన్నలక్ష్మి, రాఘవేంద్ర రావు మరియు అధ్యాపక బృందం అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ఉత్తీర్ణత శాతంలో ముందంజలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్

**మల్దకల్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ విద్యార్థులు మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి ర్యాంకులు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి. కృష్ణ మరియు అధ్యాపక బృందం వారికి అభినందనలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరంలో 93 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 76 మంది పాసై 82 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మరియు అదే విధంగా మొదటి సంవత్సరంలో 21 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ద్వితీయ సంవత్సరంలో కళాశాల టాపర్గా విశాలాక్షి బైపీసీ విభాగంలో 912 మార్కులు సాధించిన సందర్భంగా ఆ అమ్మాయికు ప్రత్యేక శుభాభివందనాలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఎంపీసీ విభాగంలో కళాశాల టాపర్గా 761 మార్కులు సాధించి వైశాలి మొదటి స్థానంలో నిలిచినట్లు, సిఇసి విభాగంలో సరిత 806 మార్కులు సాధించి మొదటి స్థానంలో ఉన్నట్లు వారు తెలిపారు. ఇక మొదటి సంవత్సరం ఫలితాల విషయానికొస్తే కళాశాల టాపర్ గా పుష్పావతి 357 మార్కులతో బైపీసీ విభాగంలో మొదటి స్థానంలో ఉన్నట్లు అదేవిధంగా ఎంపీసీ విభాగంలో శివప్రసాద్ గౌడ్ 333 మార్కులతో మొదటి స్థానంలో, సీఈసీ విభాగంలో నవీన్ 260 మార్కులతో మొదటి స్థానాన్ని సాధించినట్లు తెలిపారు వీరందరికీ అభినందనలు తెలియజేస్తూ మొదటి సంవత్సరంలో కొద్దిగా ఉత్తీర్ణశాల శాతం తగ్గినప్పటికీ వారిని కళాశాలకు ఇప్పటినుండి రెగ్యులర్గా రప్పించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి వారి ఉత్తీర్ణత శాతాన్ని మెరుగుపరచడానికి కూడా ప్రత్యేకంగా కృషి చేయనున్నట్లు వారు తెలపడం జరిగింది. అభినందించిన వారిలో అధ్యాపక బృందం రామాంజనేయులు గౌడ్, నరసింహులు మొదలగువారు ఉన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో సత్తా చాటిన స్కాలర్స్ జూనియర్ కళాశాల





**మక్తల్ మేజర్ న్యూస్ :** మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో పట్టణ కేంద్రంలోని స్కాలర్స్ జూనియర్ కళాశాల ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా విజయదుందుభి మ్రోగించినది. వివరాలకు వెళితే తబస్సుమ్ ఫస్ట్ ఇయర్ బైపిసి లో 440 కి గాను 436 మార్కులు సాధించి డిస్టిక్ టాపర్గా నిలిచింది.అదేవిధంగా ఎంపీసీ ఫస్ట్ ఇయర్ లో కళ్యాణ్ 470 కి గాను 464 మార్కులు సాధించి డిస్టిక్ టాపర్గా నిలిచాడు. అదేవిధంగా సిఈసి ఫస్టియర్ లో సానియా 500 మార్కులకు గాను 466 మార్కులు సాధించి డిస్టిక్ టాపర్ గా నిలిచింది. రెండవ సంవత్సరం ఎంపీసీ లో త్రివేణి 1000 మార్కుల గాను 993 మార్కులు సాధించి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా టాపర్గా నిలిచింది. అదేవిధంగా శ్రావణి 1000 మార్కుల గాను 980 మార్కులు సాధించి జిల్లా టాపర్గా నిలిచింది. అదేవిధంగా రజియా సిఈసి గ్రూప్లో 1000 మార్కులకు గాను 951 మార్కులు సాధించి జిల్లా టాపర్ గా నిలిచింది.ఇంతటి ఫలితాల సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు అదేవిధంగా వారి తల్లిదండ్రులకు పోషకులకు, స్టాఫ్ కు, స్కాలర్స్ యాజమాన్యం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## 25న భూభారతి అవగాహన సదస్సు విజయవంతం చేయండి : తహసిల్దార్ కె ,ఎల్లన్న



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి పథకాన్ని రైతులు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈనెల 25న మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు మండల తహసిల్దార్ కె ,ఎల్లన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ భూభారతి అవగాహన సదస్సును బుధవారం నిర్వహించాల్సి ఉండగా అనివార్య కారణాలవల్ల ఈ అవగాహన సదస్సును 25న ఉదయం 9 గంటల నుంచి 1,గంట వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు .ఈ భూభారతి అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి హాజరవుతున్నట్లు తహసిల్దార్ తెలిపారు మండలంలోని రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పూలే సినిమా విడుదలను అడ్డుకోవద్దు



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ప్రస్తుత సమాజానికి చరిత్రను , అందులోనే వాస్తవాలను తెలియ చెప్పడం లక్ష్యంగా నిర్మించిన పూలే చిత్రాన్ని అడ్డుకోవడం ఎంత మాత్రం సరికాదని బీసీ జాగృతి సేన నాయకులు అన్నారు. జడ్చర్ల మండలవిద్యా వనరులకేంద్రం ఆవరణలో నిర్వహించిన సమావేశంలో బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు గొడుగు నర్సిములు మాట్లాడుతూ హిందీ భాష లో పూలే జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన చిత్రాన్ని అగ్రకులాలకు చెందిన కొందరు వ్యక్తులు విడుదల కాకుండా అడ్డుకోవడం చరిత్రను వక్రీకరించడమేనని అన్నారు. సినిమాలోని ముఖ్యమైన సన్నివేశాలను తొలగించాలని సినిమా దర్శకులు నిర్మాతలపై ఒత్తిడి పెంచడం సమంజసం కాదని, కేంద్ర ప్రభుత్వం చర్యతీసుకుని పూలే చిత్రాన్ని ఎలాంటి తొలగింపులు లేకుండా విడుదలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీసీజాగృతి సేన నాయకులు లింగం పేట్ శేఖర్, మాచారం శ్రీనివాస్, గోపాల్,దర్మసమాజ్ పార్టీ నాయకులు రంగయ్య మహారాజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు భీమ్ రాజు,వెంకటేష్, నాగరాజ్, నాగేష్, సత్యం పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్



**మద్దూరు మేజర్ న్యూస్ :** జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ మంగళవారం రోజు పట్టణ కేంద్రంతోపాటు దోరేపల్లి, పల్లెగడ్డ తండా , చెందిన వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. రైతులు వరి ధాన్యం స్వీకరించడానికి వచ్చే సమయంలో నాణ్యత ప్రమాణాలు అయినా చెత్త తాలు, మట్టి పెడ్డలు, రాళ్లు, తేమశాతం 17.0% ఉండేలా చూసుకోవాలని అన్నారు. అలాగే అకాల వర్షాల వలన కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే రైతులకు అవసరమైన దగ్గర సెంటర్ సంబంధిత అధికారులు టార్పాలిన్ లు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రావణ్ కుమార్, శ్వేత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ సభను జయప్రదం చేయండి

### - బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శివరాజ్ పాటిల్



**కృష్ణ మేజర్ న్యూస్ :** ఈ నెల 27 ఆదివారం వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలని మాజీ జడ్పీటీసీ తనయుడు, మండల బీఆర్ఎస్ యువ నాయకులు శివరాజ్ పాటిల్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ భారీ బహిరంగ సభకు మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కృష్ణ మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పార్టీ శ్రేణులు తరలివెళ్లి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం, ప్రజల కొసం బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధపు హామీలతో మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను గొస పెడుతున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రజలు మళ్ళీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను కోరుకుంటున్నారని అన్నారు. సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవం పురస్కరించుకొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన 27 నా జరిగే సభకు గ్రామలో పార్టీ జెండాను ఎగురవేసి అనంతరం సొంత వాహనలతో పాటు పార్టీ తరపున ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల్లో సభకు గులాబీ దండుతో తరలి వెళ్లి సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ యువ నాయకులు శివరాజ్ పాటిల్ తెలిపారు.

## మే 20న సార్వత్రిక సమ్మె



**పాలమూరు మేజర్ న్యూస్ :** కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు రద్దు చేయాలని కోరుతూ మే 20న జరగ నున్న సార్వత్రిక సమ్మె ను ప్రజలంతా పాల్గొని విజయ వంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కోశాది కారి వంగూరు రాములు అన్నారు. మంగళవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో కార్మిక ,రైతు వ్యవసాయ కూలీలతో సమ్మె జిల్లా సదస్సు లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రశాంగించారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపైన సమర శంఖం పూరించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక వర్గం 100 సంవత్సరాల్లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను ముందుకు తేవడం దుర్మార్గమన్నారు. కార్పొరేట్లకు యాజమాన్యాలకు ఊడిగం చేయడానికి మోడీ ఎన్ డి ఏ ప్రభుత్వం పని చేస్తుందని విమర్శించారు. సదస్సులో టి.యు.సి.ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి వెంకటేష్,రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు ,సిఐటియు రాష్ట్ర నాయకులు కిళ్ళే గోపాల్, టియుసిఐ జిల్లా కార్యదర్శి సాంబశివుడు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి సురేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.కురుమూర్తి ,టి ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు ధన్వాడ రాములు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్ పాల్గొని మాట్లాడారు. క్షేత్రస్థాయిలో కార్మిక జనరల్ బాడీ లు అడ్డా మీటింగులు గేట్ మీటింగ్లు గ్రూప్ మీటింగులు నిర్వహించాలని,సమ్మె నోటీసులు యాజమాన్యాలకు ఇవ్వాలని విస్తృతంగా కరపత్రాలు పోస్టర్లు వేయాలని తీర్మానించారు.

## రష్యా విప్లవ నాయకులు లెనిన్ కు ఘన నివాళులు




**పాలమూరు మేజర్ న్యూస్ :** ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా రష్యా లో విప్లవం సాధించిన వ్యక్తి కామ్రేడ్ లెనిన్ చిత్ర పటానికి వామపక్ష నాయకులు ఘన నివాళ్ళ ర్పించారు. మంగళవారం సిఐటియు జిల్లా కేంద్రంలో లెనిన్ 155 వ జయంతి నిజరిపారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు సిఐటియు రాష్ట్ర నాయకులు వంగూరు రాములు మాట్లాడుతూ మహానేత సిద్ధాంత సూత్రాల విప్లవల ప్రయోక్త లెనిన్ అని, ఉద్యమ నిర్మాతగా,వ్యూహ శిల్పిగా విప్లవ కారుడిగా గుర్తింపు తెచ్చుకున్న గొప్ప పోరట యోధుడని కొనియాడారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్,జిల్లా కార్యదర్శి కురుమూర్తి, నాయకులు కడియాల మోహన్, లక్ష్మయ్య, సురేష్, వెంకటేష్,సాంబశివుడు,చంద్రకాంత్, ఖమర్ అలీ, తెలుగు సత్తయ్య, వేణుగోపాల్, పాండు, ఆంజనేయులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం రైతుల పాలిట వరం



**ఉప్పునుంతల మేజర్న్యూస్:** మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తాసిల్దార్ ప్రమీల మాట్లాడుతూబిభూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టం ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి ఒక్కొక్క అంశల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం %-% 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.అవగాహన సదస్సుల అనంతరం మే మొదటి వారంలో అధికారులు గ్రామాల వారీగా సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు.భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు..బి ధరణి లో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు.ఆర్థిక స్థోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు..ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందేన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యల తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు.భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలనిసూచించారుపెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలువెలువడనున్నాయని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రమీల మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్టా అనంత రెడ్డి మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి రామచంద్రయ్య నాయకులు రైతులు పాల్గొన్నారు.

# అతి త్వరలోనే 150 పడకల ఆసుపత్రి పనులు ప్రారంభం

### - ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కృషి అభినందనీయం

### - కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని 916, 917 సర్వే నంబర్ లో 150పడకల ఆసుపత్రి స్థలాన్ని పరిశీలించి అక్కడే నిర్మాణం చేపట్టాలని గత కొన్ని మాసాల నుండి ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి చేస్తున్న ప్రయత్నం కొలిక్కి వచ్చిందని.. అతి త్వరలోనే పనులు ప్రారంభించి,శరవేగంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..150 పడకల ఆసుపత్రి నిర్ధారిత స్థలం. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ పరిధిలోనిదని మక్తల్ పాలన చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక ప్రభుత్వ సంస్థకు సంబంధించినటువంటి ఆస్తి మరో ప్రభుత్వ సంస్థకు బదలాయింపు జరగడం ఇదే తొలిసారి అని,ఇందులో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికృషి ఎనలేనిదని కొనియాడారు.ప్రభుత్వపరంగా అన్ని అనుమతులతో కూడిన ప్రొసీడింగ్ ఉత్తర్వులు హెల్త్ డిపార్ట్మెంట్ సూపరింటెంట్ కు అందించడం జరిగిందని, అతి త్వరలో 150 పడకల ఆసుపత్రి నిర్మాణం పనులు శరవేగంగా ప్రారంభించుకునేందుకు అన్ని విధాల పాలన పరమైన అనుమతులు రావడం పట్ల హర్ష వ్యక్తపరిచారు. అతి త్వరలో ఆసుపత్రి పనులు ప్రారంభించి, శరవేగంగా పూర్తి చేసి సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.ఈ సమావేశంలో కట్ట సురేష్ కుమార్ గుప్తా, చంద్రకాంత్ గౌడ్, బి.గణేష్ కుమార్, సాయి ఫైనాన్స్ శీను, ఏ. రవికుమార్, కట్ట వెంకటేష్, గాయత్రి అనిల్ కుమార్, హనుమంతు, జుట్ల అంజప్ప, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో బాధ్యతగా విధులు నిర్వర్తించాలి : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం తెలిపారు. మంగళవారం ఉదయం ఉమ్మడి జిల్లా నుండి నారాయణపేట జిల్లా కు బదిలీపై వచ్చిన 61 మంది హెూమ్ గార్డ్స్ తో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు హెూంగార్డులు ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో తమ కేటాయించిన పోలీస్ స్టేషన్లో బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. హెూమ్ గార్డ్స్ బదిలీలు జిల్లా పరిధిలో పూర్తిగా పారదర్శకంగా బదిలీ చేయడం జరుగుతుందని, అందరినీ చిట్టీల ద్వారా డ్రా తీసి తమ కేటాయించిన పోలీస్ స్టేషన్ కి బదిలీ చేయడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు. స్టేషన్లో తమకు అప్పగించిన విధులు క్రమశిక్షణతో పాటు బాధ్యతగా పని చేయాలని తెలిపారు. ఎవరికి ఎలాంటి సమస్య ఉన్న స్వయంగా నన్ను ఆఫీసులో సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. పోస్టింగ్ గురించి ఎలాంటి రేకమెండ్ చేయరాదని తెలిపారు. పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యమని ప్రతి ఒక్కరూ ఇది గుర్తించుకోవాలని తెలిపారు. పోలీస్ శాఖలో ఒకరు తప్పు చేస్తే అది అందరికీ వర్తిస్తుందని కావున జాగ్రత్తగా నీతి నిజాయితీగా తమ విధులు నిర్వర్తించి ప్రజలకు మంచి సేవలు అందించాలని సూచించారు. హెూంగార్డ్స్ ను ఎంప్టీ సెక్షన్, జనరల్ డ్యూటీ, బ్లూ కోట్స్, ట్రాఫిక్, టప్పల్ డ్యూటీ, వంటి విభాగాల్లో నియమించడం జరిగిందని, వారు తమ కేటాయించిన విభాగాల్లో నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎండి రియాజ్ హూల్ హక్,ఆర్ ఐ నరసింహ,ఆర్ ఎస్సై లు శివ శంకర్, మద్దయ్య, హెూంగార్డ్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగిని వేధిస్తున్న మున్సిపల్ మేనేజర్ పై చర్య తీసుకోవాలి

### - కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కార్మిక, మహిళా సంఘాల నేతలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** గత కొన్ని రోజులుగా మునిసిపల్ మహిళా ఉద్యోగులను వేధిస్తున్న మున్సిపల్ మేనేజర్ పై చర్య తీసుకోవాలని మంగళవారం రోజు నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బి బల్ రామ్ ,టియుసిఐ జిల్లా నాయకులు కే కాశీనాథ్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా నారాయణపేట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్ ఉద్యోగులపై తిట్ల పురాణాలతో చెలరేగిపోతున్నారని పత్రికలో రాయలేని విధంగా, బహిరంగ మాట్లాడలేని దుర్భాషలతో మేనేజర్ చిందులేస్తున్నారని విషయం ఈనెల 16న కమిషనర్ దృష్టి కూడా తీసుకొని పోవడం జరిగిందని అన్నారు. ఈ విషయం మునిసిపల్ కమిషనర్ కు గతం పిర్యాదు చేయగా మరోసారి ఇట్లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూద్దామని హామీనివ్వడం జరిగిందని తెలిపారు. కమిషనర్ మందలించి వారం రోజులు గడవకముందే మల్లి ఈరోజు అనగా ఏప్రిల్ 22 శుక్రవారం రోజు ఉదయం 10:30 గంటలకు కార్యాలయంలో మహిళా ఉద్యోగిని పై కోపపడుతూ దుర్భాషలాడుతూ ఊగిపోయాడని వివరించారు. మహిళల అని చూడకుండా కనీసం గౌరవం లేకుండా ఒక ఆఫీసర్ కు ఇది తగదని ఎన్నిసార్లు చెప్పినా విన్నవించుకోవడంలేదని కలెక్టర్ దగ్గర వాళ్లు వాపోయారు. కనుక ఈ విషయంపై సమగ్రమైన విచారణ చేసి దుర్భాషలాడుతున్న మున్సిపల్ మేనేజర్ పై చర్య తీసుకోవాలని కోరారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో మహిళా సంఘం నేతలు మాధవి, జ్యోతి ,సాయి తదితరులు ఉన్నారు.

## నాగర్‌కర్నూల్ జిల్లా దోమల పంటలో చిరుత సంచారం.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమరాబాద్ మండల పరిధిలో గల దోమల పెంట గ్రామంలో సోమవారం రాత్రి గ్రామంలోని రామాలయం వెనక వీధి లో చిరుత సంచారం సి సి కెమెరా పుటేజీలో వెల్లడైంది. చిరుత సంచారం గ్రామంలోని కాలనీవాసులు గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**లింగాల,మేజర్ న్యూస్:** ప్రమాదవశాత్తు మృతి చెందిన బాల్యమిత్రుని కుటుంబం పేదరికంతో మగ్గుతుండడాన్ని చూసి చలించిపోయిన స్నేహితులు ఆ కుటుంబాన్ని ఆదుకుంటూ వివాహ వేడుకల్లో ఆర్థిక సహాయం అందించి అందరికి ఆదర్శంగా నిలిచిన సంఘటన లింగాలలో మంగళవారం జరిగింది. మండల కేంద్రానికి చెందిన బోగ అనిల్ కుమార్ ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఇంటికి పెద్ద దిక్కై కుటుంబాన్ని పోషిస్తున్న అనిల్ కుమార్ చనిపోవడంతో ఆ కుటుంబ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. 2012 -13 విద్యా సంవత్సరం 10వ తరగతి మిత్రులు 40 వేల రూపాయలు సేకరించి మృతి చెందిన అనిల్ కుమార్ చెల్లెలి వివాహ వేడుకల్లో పాల్గొని తల్లిదండ్రులకు అందజేశారు. పేదరికంతో మగ్గుతున్న స్నేహితుని కుటుంబానికి ఆదుకుంటూ ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచిన బాల్య మిత్రులకు పతనానికి విచ్చేసిన వారు అభినందించారు.

## రష్యా విప్లవ రథసారథి కామ్రేడ్ లెనిన్ 155 వ జయంతి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో రష్యా విప్లవ రథసారధి కామ్రేడ్ లెనిన్ 155 వ జయంతి పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ%శీ% పర్వతాలు మాట్లాడుతూ లెనిన్ 1870 ఏప్రిల్ 22వ తేదీన జన్మించారని రష్యాలో జార్ చక్రవర్తుల దోపిడీ నిరంకుశ వ్యవస్థ పై తిరుగు లేని పోరాటం చేశారన్నారు, ఆయన బతికింది కేవలం 54 సంవత్సరాలు అయినప్పటికి రష్యాలో 1917లో విప్లవం సాధించటం కోసం రష్యా ప్రజలందరినీ ఏకం చేసి అనేక తిరగబాటు ఉద్యమాలు ఆయన నాయకత్వంలో మార్క్సిస్టు అవగాహనతో ప్రజలను చైతన్యపరిచి రష్యాలో విప్లవం సాధించారన్నారు, 1917 నుంచి 70 సంవత్సరాలు కమ్యూనిస్టు పార్టీ రష్యాలో అధికారంలో కొనసాగినదని ప్రపంచంలో సగం జనాభా ఆ రోజుల్లో రష్యా వైపు చూడాల్సిన పరిస్థితిలు నెలకొన్నాయని తెలిపారు. ఆయనను పెట్టుబడిదారులు దేశ బహిష్కరణ చేశారని అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఆయన వ్యాసాలు ప్రసంగాలు ద్వారా ప్రజలను చైతన్యపరిచిన గొప్ప మేధావి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. ఆంజనేయులు, నాయకులు జగన్, వెంకటయ్య, మల్లేష్, రాము, విజయ్, బ్రిద్ధ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



బిజినపల్లి మేజర్ న్యూస్ : మండల కేంద్రం చెందిన జంగయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో బాధిత కుటుంబానికి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగన మోని కిరణ్ ఆర్థిక సహాయం అందించారు. మృతుడి కుమారుణ్ణి పరామర్శించి మంగళవారం ఆర్థిక సహాయాన్ని అందించి భరోసా కల్పించారు. భవిష్యత్తులో సైతం బాధిత కుటుంబానికి అండగా ఉంటానని అధైర్య పడవద్దని ధైర్యం చెప్పారు. ఆయన వెంట సిద్దుల శివ గ్రామ యువకులు ఉన్నారు.

## తాడూరు ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బడిబాట కార్యక్రమం



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండలంలో తాడూరు గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల యందు ప్రతిరోజు ఉపాధ్యాయుల ముందస్తు బడిబాటలో భాగంగా మంగళవారం ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరిస్తూ, ప్రైవేటు పాఠశాలలో కంటే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చదివించడం ద్వారా ఈ సమాజంలో సాంఘిక, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అసమానతలను తొలగించడానికి ప్రభుత్వ పాఠశాల ఎంతో ఉపయోగకరమని తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జక్క రామస్వామి, ఉపాధ్యాయులు శ్యామల, పద్మ, గోపి, వసంత్ కుమార్, ముకురాల శ్రీను, లక్ష్మీనారాయణ పాల్గొని బడిబాటను విజయవంతం చేశారు.

## గ్రామసభల ద్వారా ఎంచుకున్న వారికే ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలి: కాంగ్రెస్ నాయకులు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కి మరియు మండల అభివృద్ధి అధికారికి నిరుపేదలకు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లను ఇందిరమ్మ కమిటీల ద్వారా అక్రమాలు జరిగే అవకాశం ఉన్నందున గ్రామసభల ద్వారా గ్రామానికి కేటాయించిన ఇండ్లను తుదిగా నిర్ణయం చేయాలని, నాలుగు గోడల మధ్య లబ్దిదారులు ఎంపిక చేపట్టరాదని ఈ వినతిని పత్రాన్ని కలెక్టర్ దృష్టికి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని తాసిల్దార్ మురళి గౌడ్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు గోవిందు ,మదిలేటి, తిరుపతయ్య, రామరాజు, శ్రీనివాసులు, రమేష్ రాముడు, రమేష్,అంజి శ్రీరామ్ రాములు, కృష్ణయ్య, బిసన్న గ్రామ పెద్దలు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంపై అవగాహన సదస్సును విజయవంతం చేయాలి: తాసిల్దార్



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** బుధవారం ఉదయం 11:30 గంటలకు శ్రీరంగాపూర్ క్లస్టర్ పరిధిలో శ్రీరంగాపూర్ గ్రామ రైతు వేదిక నందు భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని తహసిల్దార్ ఎస్. మురళి గౌడ్ పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సుకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి , అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటేశ్వర్లు, ఆర్డిఓ డి సుబ్రహ్మణ్యం హాజరవుతున్నారు. ఈ సదస్సులో ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూభారతి చట్టం వలన రైతులకు లాభాలు మరియు సందేహాలకు నివృత్తి చేస్తారు. రైతులు ఈ అవగాహన సదస్సుకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తహసిల్దార్ మురళి తెలిపారు.

## అదుపుతప్పి లారీ బోల్తా



**చారకొండ: మేజర్ న్యూస్ :** చారకొండ మండల కేంద్రంలో జడ్చర్ల- కోదాడ జాతీయ రహదారిపై అదుపుతప్పి వరిధాన్యం లారీ బోల్తా పడిన మంగళవారం చోటు చేసుకొంది. స్థానికుల కథనం ప్రకారం తెల్లవారు జామున పరిధాన్యం లోడుతో కల్వకుర్తి నుండి దేవరకొండ వైపుకు వెళ్తున్న లారీ వెనకాల ఉన్న టైర్ల డెక్స్ విరిగి బోల్తా పడింది. దీంతో లారీ టైరు ఊడి సమీపంలో ఉన్న వరి చేనులో పడింది. ధాన్యం సంచులు కిందపడిపోయాయి. డ్రైవర్ మహమ్మద్ సురక్షితంగా బయట పడ్డాడు. విషయం తెలుసుకొన్న ఎస్ఐ శంషుద్దీన్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. లారీ బోల్తా పడిన సంఘటనలో ఎలాంటి పిర్యాదు అందలేదని ఎస్ఐ శంషోదీన్ పేర్కొన్నారు.

## చలో వరంగల్



**కృష్ణ మేజర్ న్యూస్ :** వరంగల్ జిల్లాలో ఈ నెల 27 న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలని మండలంలోని కున్సి గ్రామ బీఆర్ఎస్ యువ నాయకులు భీమ్ మంగళవారం పత్రిక సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు రామన్న గులాబీ సైన్యం పెద్ద ఎత్తున తరలి వెళ్ళి సభను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ సభ ద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతుందన్ని తెలిపారు.

## వరంగల్ సభను విజయవంతం చేయాలి




**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఆర్ఎస్ రజితోత్సవాలలో భాగంగా ఈనెల 27వ,తేదీన వరంగల్లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని,మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో వాల్ రైటింగ్ ప్రారంభించిన మాజీ యం.పి.పి.కర్రోళ్ల శ్రీనయ్య.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్యాంసుందర్ రెడ్డి,తిరుపతయ్య,శేఖర్ రెడ్డి, బాలకిష్టయ్య, అంజి, నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండి ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు అఖిల్ కుమార్



**కృష్ణ మేజర్ న్యూస్ :** బడిఈడ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి వారికి బంగారు భవిష్యత్ కల్పించాలని ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు అఖిల్ కుమార్ అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు మంగళవారం మండల పరిధిలోని హిందూపూర్ లో ప్రాథమికోన్నత పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈరోజు భూభారతి అవగాహన సదస్సు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ఈరోజు ఉదయం 10.00 గంటలకు నియోజకవర్గ శాసనసభ్యులు .చిట్టెం.పర్ణికా రెడ్డి ధన్వాడ మండల తహశిల్దార్ కార్యాలయము లో ఏర్పాటు చేసిన "భూ భారతి"చట్ట అవగాహన సదస్సు కు విచ్చేయుచున్నారు. రాష్ట్ర రైతాంగ సౌలభ్యం మేరకు భూ సమస్యలకు పరిపూర్ణ పారదర్శకతతో ఎలాంటి అవినీతికి,అక్రమాలకు తావు లేకుండా"భూ భారతి" చట్టం తీసుకువచ్చింది. కావున మండల రైతాంగానికి ధన్వాడ మండల తహశిల్దార్ కార్యాలయంలో ఇట్టి చట్టం పై అవగాహన కల్పించేందుకు "భూ భారతి "చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది. మండలానికి చెందిన రైతులు,పుర ప్రజలు,మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, కార్యక్రమమునకు హాజరుకాగలరని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి నరహరి ముదిరాజ్ తెలిపారు.

## జూపల్లిలో గుండె పోటుతో అంగన్వాడి టీచర్ మృతి





చారకొండ: మేజర్ న్యూస్ : మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్ కొప్పు లక్ష్మమ్మ (48) గుండె పోటుతో మృతి చెందింది. సోమవారం అర్ధరాత్రి చాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యలు తెలిపారు. 17 ఏళ్లుగా జూపల్లి అంగన్వాడి సెంటర్-3 లో టీచరుగా విధులు నిర్వహిస్తున్నారు. లక్ష్మమ్మ మృత దేహంపై అంగన్వాడి సీడీపీవో భాగ్యలక్ష్మి, సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడి వర్కర్స్, హెల్పర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మానమ్మ, సీఐటీయూ నాయకులు శివరాములు, బాలస్వామి, చారకొండ, వంగూరు, వెల్దండ అంగన్వాడి టీచర్లు, స్థానిక నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మమ్మ అంతక్రియలకు ఐసీడీఎస్ ద్వారా రూ.20 వేలు, వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు రూ.10 వేలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. లక్ష్మమ్మ భర్త గతంలోనే మృతి చెందాడు. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు, తల్లి దండ్రులు మృతి చెందడంతో ఇద్దరు కుమారులు అనదలయ్యారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

## నూతన తాసిల్దార్ కార్యాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు..

### ప్రొసీడింగ్స్ అందజేసిన కలెక్టర్ ఆదర్శ్ సురభి....

**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి కృషితో వనపర్తి నియోజకవర్గం శ్రీరంగాపురం ఏధుల మండల తాసిల్దార్ కార్యాలయాలలా భవన నిర్మాణాలకు 64 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే మెగా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారికివనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు ఏదుల, శ్రీరంగాపూర్ నూతన తాసిల్దార్ కార్యాలయాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసినట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు ఈ తహసిల్దార్ కార్యాలయాల నిర్మాణంతో ఆయా మండలాల ప్రభుత్వ పాలన వ్యవస్థకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు శ్రీరంగాపురం మండలం తో పాటు నూతనంగా ఏర్పడిన ఏదుల మండలానికి సైతం తాసిల్దార్ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి నిధుల మంజూరీకి కృషిచేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆయా మండలాల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వక్ఫ్ సవరణ బిల్లు వెనక్కి తీసుకునే వరకు నిరసనలు

**- ఈనెల 26న జరిగే బహిరంగ సభలో ముస్లింలు, ప్రజాస్వామికవాదులు అధిక సంఖ్యలో పాల్గొనాలి**

**- డిసిసి ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ**



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకొని తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకునే వరకు నిరసనలు చేపడుతామని డిసిసి ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మైనార్టీ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిరుపేదల ముస్లింల సంక్షేమం కోసం చాలామంది దాతలు వక్ఫ్ ఆస్తులు, భూములు అల్లా పేరుతో ఇస్తారని, ఈ వక్ఫ్ లో కేంద్ర ప్రభుత్వం పెత్తనం ఎందుకని ప్రశ్నించారు. కేవలం ముస్లిం మైనార్టీలను అనగదొక్కడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని ఆరోపించారు. వక్ఫ్ బోర్డులో ఇతరులను ఏ విధంగా చేర్చుతారని అన్నారు. దేశంలో మతాల మధ్య చిచ్చు పెట్టడానికి కింద ప్రభుత్వం ఈ చట్టం తీసుకొచ్చిందని అన్నారు. వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఈనెల 26వ తేదీన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో సాయంత్రం 7 గంటలకు జరిగే భారీ బహిరంగ సభకు ఉమ్మడి జిల్లాలోని ముస్లింలు, ప్రజాస్వామికవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సభలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షులు మౌలానా ఖలేద్ సైపుల్ల, ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జి.మధుసూదన్ రెడ్డి, అనిరుద్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ మైనార్టీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ ఫయాజ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభకు ముస్లింలు అధిక సంఖ్యలో హాజరై వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా తమ నిరసన తెలియజేయాలని కోరారు. సమావేశంలో మైనార్టీ విభాగం అసెంబ్లీ అధ్యక్షులు ఫక్రుద్దీన్ ఖురేషి, మైనార్టీ విభాగం పట్టణ అధ్యక్షులు గులాం జహీర్, మాజీ కౌన్సిల్ ఖాజా పాషా తదితరులు పాల్గొన్నారు.

# ధరణిలో వచ్చిన సమస్యలకు పరిష్కారం భూ భారతి చట్టం

**- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, - భూ భారతి చట్టంలోని ప్రతి అంశాన్ని ప్రజలందరూ అవగాహన చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





**రేవల్లి మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వం 18 లక్షల ఎకరాల భూమిని మాయం చేసి తీసుకొచ్చిన మాయదారి ధరణి చట్టాన్ని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బంగాళ ఖాతంలో వేయడం జరిగిందని, ధరణి స్థానంలో రైతులకు మేలు చేసే రైతు పక్షపాతి అయిన భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు.మంగళవారం రేవల్లి మండలం రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం - 2025 అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి చట్టం ద్వారా ఏర్పడిన సమస్యలు ఏమిటి, భూ భారతి చట్టం వల్ల కలగనున్న లాభాలు ఏమిటి అనేది తెలుసుకోవడానికి ప్రతి మండలంలో రైతులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో ఉన్న ధరణి చట్టం ప్రకారం తహసిల్దార్ ఒకసారి రిజిస్ట్రేషన్ చేస్తే అందులో తప్పులు ఉన్నా, ఏ సమస్య ఉన్న తిరిగి సరి చేసేందుకు తహసీల్దార్ కు గానీ, ఆర్డీఓ లేదా కలెక్టర్ కు సైతం అధికారం లేకుండా ఉండేదని గుర్తు చేశారు. అన్నదమ్ముల మధ్య గొడవలు ఏర్పడ్డాయని, సమస్యల పరిష్కారానికి సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని, అయినప్పటికీ చాలా సమస్యలు పరిష్కారం కాకుండా ఉండిపోయాయన్నారు. ఇలాంటి ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపిస్తూ భూ భారతి చట్టం తీసుకురావడం జరిగింది. సమస్యలు ఉంటే ఆర్డీఓ, కలెక్టర్ కు అప్పీల్ చేసుకునే రెండెంచెల అప్పీల్ వ్యవస్థ భూ భారతి చట్టంలో కల్పించడం చాలా కీలకమన్నారు. భూ సమస్యల పరిష్కారానికి గతంలో వెయ్యి రూపాయలు చలానా కట్టి సివిల్ కోర్టులో కేసు పెట్టాల్సి వచ్చేదని, ఇప్పుడు ఒక్క రూపాయి కట్టకుండా, అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఏ చర్య తీసుకోకుంటే ఆటోమేటిక్ గా పరిష్కారం అయిపోతుందని తెలిపారు. భూ సమస్యలు, సర్వే చేయడానికి త్వరలో 1000 మంది నూతన సర్వేయర్ల నియామకం చేపట్టడం జరుగుతుందని, అదేవిధంగా మరో 600 మంది ప్రైవేట్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి సేవలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ అధికారుల పై నిందలు మోపి వి.ఆర్. ఒ వ్యవస్థను రద్దు చేసిందని, భూ భారతి చట్టం ప్రకారం తిరిగి రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. గ్రామాల్లో సలహా కమిటీ ఏర్పాటు చేసి రైతుల భూ సమస్యలు క్షేత్రస్థాయిలో పరిశీలించి తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం చేయడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లాలో తిరిగి అసైన్డ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, అసైన్డ్ సమస్యల పరిష్కారానికి శాసన సభ్యులు చైర్మన్ గా వ్యవహరిస్తారని తద్వారా సమస్యలు పరిష్కరించుకునేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 26 లక్షల మంది రైతులకు రూ. 2.00 లక్షల వరకు రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు.రాష్ట్రము లో అందరు ఒకే విధమైన ఆహారం తినాలి అనే ఉద్దేశం తో పేదలు అందరికీ సన్న బియ్యం ఉచితంగా అందించాలని 3.10 కోట్ల మందికి రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి వనపర్తి జిల్లాలో 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ ను మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా విశ్రాంత ఐ.ఏ.ఎస్. మురళి సలహాలు సూచనల మేరకు ప్రతి మండల కేంద్రంలో రూ . 5 కోట్ల వ్యయంతో అన్ని మౌలిక సదుపాయాలతో మోడల్ పాఠశాల నిర్మించి బస్సులు ఇచ్చి చుట్టు పక్కల గ్రామాల నుంచి విద్యార్థులను తరలించి సెమీరెసిడెన్సియల్ లొ విద్యార్థుల కు మంచి పౌష్ఠిక ఆహారం అందించి వారికీ విద్యాభ్యాసం చేయించడం జరుగుతుందన్నారు.ఈ యాసంగిలో పండించిన ప్రతి గింజను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని, తాలు, మట్టి ఎక్కువగా లేకుండా ఉండేందుకు కోత యంత్రాలకు ఆర్.పి.యం 19-20 పెట్టి కోతలు చేపట్టాలని సూచించారు. ప్రతి గ్రామానికి, మండలానికి మంచి రోడ్లు వేసుకొని జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన వారు గరిష్టంగా 600చదరపు అడుగులో మాత్రమే ఇల్లు నిర్మించుకోవాలని అప్పుడే బిల్లు పడుతుందన్నారు. లేనిపక్షంలో పేద ప్రజలు అనవసరంగా అప్పుల బారిన పడిపోతారని సూచించారు. భూ భారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రభుత్వం ఏదైనా కొత్త చట్టం తీసుకువచ్చినపుడు అందులోని ప్రతి అంశాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ప్రజలకు ఉంటుందన్నారు. సమస్యలు వచ్చి న్యాయ వ్యవస్థకు వెళ్ళాక చట్టంలో ఉన్న అంశం నాకు తెలియదు అనిచెప్పడానికి వీలు లేదన్నారు. ఇంతకు ముందు ఉన్న ధరణి చట్టంలో ఉన్న సమస్యల పరిష్కారానికి మేధావులతో చర్చించి భూ భారతి చట్టం -2025 తీసుకురావడం జరిగిందన్నారు. ఏ చట్టం రూపొందించినా వాటి నిబంధనలు తీసుకురావడానికి కొన్ని సంవత్సరాల సమయం పట్టేదని కానీ భూ భారతి చట్టం ఏర్పాటు చేశాక నిబంధనలు కేవలం రెండు నెలల్లో రూపొందించడం గొప్ప విషయం అన్నారు. ఇందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలపాలని కోరారు. భూ భారతి చట్టం ప్రకారం ఏదైనా భూమి రిజిస్ట్రేషన్ చేసే ముందు క్షేత్రస్థాయిలో సర్వే చేసి నాలుగు దిక్కుల హద్దులు నిర్ణయించుకొని పట్టా పాస్ పుస్తకంలో భూమి వివరాలతో పాటు పటం ముద్రించడం జరుగుతుందన్నారు. తద్వారా భవిష్యత్తులో ఇబ్బందుకు తలెత్తే అవకాశం ఉండదన్నారు. రిజిస్ట్రేషన్ లో లేదా మ్యుటేషన్, సక్సెషన్ సమయంలో తప్పు జరిగిందని భావిస్తే ఆర్డీఓ కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆర్డీఓ స్థాయిలో కూడా తప్పు చేస్తే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. పాస్ పుస్తకం తో పాటు ప్రతి భూమికి ఒక భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఉద్దేశ్యపూర్వకంగా ఎవరైనా తప్పుడు సమాచారం ఇచ్చి రిజిస్ట్రేషన్ లేదా మ్యుటేషన్ చేయించుకున్న లేదా అధికారులు తప్పు చేసిన అప్పీల్ చేసుకుంటే తప్పు చేసిన వారికి నోటీస్ ఇవ్వడం అధికారులు తప్పు చేస్తే చర్యలు తీసుకొని తప్పును సరి చేయడం జరుగుతుందన్నారు. ఎవరిదైనా భూ రికార్డులు కావాలి అనుకుంటే తహసిల్దార్ సర్టిఫై తో వివరాలు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉండి తండ్రి చనిపోతే ఇద్దరు స్లాట్ బుక్ చేసుకొని ఇద్దరమే హక్కుదారులమి అన్యాయంగా మ్యుటేషన్ చేయించుకుంటే ఇంతకు ముందు చట్టంలో తప్పు సరిదిద్దుకోవడానికి వీలు లేకుండా పోయిందన్నారు. భూ భారతి చట్టంలో నోటీస్ ఇచ్చి సరిదిద్దుకునే అవకాశం ఉందన్నారు. పెండింగ్ లో ఉన్న సాదా బైనామా కేసులను సైతం ఆర్డీఓ క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించుకునే అవకాశం భూ భారతి చట్టంలో కల్పించిందన్నారు. అందుకే భూ భారతి చట్టం పై ప్రజలు క్షుణ్ణంగా తెలుసుకోవాలని అందుకే చట్టం గురించి కరపత్రాలు పంచడం జరుగుతుందన్నారు. భూ భారతి చట్టం గురించి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం సైతం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రేవల్లి తహసిల్దార్ లక్ష్మీ, ఆర్ ఐ శంకర్,మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు సత్యశీలా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పర్వతాలు, పలు గ్రామాల రైతు సంఘాల నాయకులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## పాలమూరు విశ్వవిద్యాలయంలో ఘనంగా ధరిత్రి దినోత్సవం



**మహబూబ్ నగర్ పియూ మేజర్ న్యూస్ :** పాలమూరు విశ్వవిద్యాలయంలోని ఎన్విరాన్మెంట్ సైన్స్ డిపార్ట్మెంట్లో మంగళవారం దరిత్రి దినోత్సవం నిర్వహించారు.కార్యక్రమంలో విద్యార్థులు ఘనంగా వివిధ నమూనాలను భూమి దాని పటాపంచలు, భూమిలో ఉండేటటువంటి వివిధ పొరలు ఏ విధంగా భూమి యొక్క వివిధ భాగాలు భూమిలో ఉండేటటువంటి మట్టి దాని యొక్క ప్రాధాన్యత అదేవిధంగా పర్యావరణం భూమిని ఎలా కాపాడుతుంది అదేవిధంగా భూమి చుట్టూ ఉండేటటువంటి వాతావరణము ఇవన్నీ కూడా ఏ విధంగా ఒకదానికొకటి అనుబంధంగా ఉంటాయి అనేటువంటి విషయంపై వారు ప్రదర్శన చేశారు. కార్యక్రమాన్ని పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రమేష్ బాబు ,గ్రీన్ రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ఆరంభించారు. భూమిపై ప్లాస్టిక్ వాడకం వల్ల అమెరికా మొదటి స్థానంలో బ్రిటన్ రెండవ స్థానంలో యూకేఈ మూడవ స్థానంలో భారతదేశం నాలుగవ స్థానంలో ఉందని ధరిత్రి ప్లాస్టిక్ మాయమవుతుందని ధరిత్రిని వాతావరణ కాలుష్యం నుండి అదేవిధంగా వివిధ వాతావరణ విషపూరిత కారకాల నుండి ఈ యొక్క గ్రహాన్ని దరిద్రుని కాపాడుకోవాలని ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ విద్యార్థులకు వివరించారు. తరతరాలలో నుండి ఉండేటటువంటి దరిద్రులోని మట్టి కలిసితం అవుతుందని ఇది వ్యవసాయంలో వాడే రసాయనాల వల్ల కలుస్తమవుతుందని పరిశ్రమల వల్ల కలిష్టమవుతుందని అదేవిధంగా మానవ సంబంధ ప్రక్రియల వల్ల ఈ యొక్క భూమిలోని మట్టి కలుస్తాం కావడంవల్ల వచ్చే తరాల యొక్క మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని పి యు రిజిస్టర్ ప్రొఫెసర్ రమేష్ బాబు గారు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి భూమి నమూనాలను వాతావరణము గ్రీన్ హౌసెస్, గ్రీన్ హెూం అదేవిధంగా సహజసిద్ధంగా ఉండే మట్టికుండ నిర్మాణము, సీడ్ బాల్స్ యొక్క నిర్మాణము వాటి యొక్క ప్రాముఖ్యత అడవుల్లో పెంపకం వాటి యొక్క ప్రాముఖ్యత సహజసిద్ధమైనటువంటి నీటి వనరులను పరిరక్షించడం కాపాడడం తర్వాతి తరాలకు అందించడము, ప్లాస్టిక్ స్థానంలో సహజసిద్ధమైన ఆకుల నిర్మాణంతో చేసినటువంటి గ్లాసులు ప్లేట్లను వాడే విధానాన్ని విద్యార్థులు నమూనా రూపంలో ప్రదర్శించారు. విద్యార్థులు వేసినటువంటి రంగవల్లి ధరిత్రి నిర్మాణమును ఉపకులపతి రిజిస్టర్ మరియు ప్రిన్సిపల్ డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి లు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి మధుసూదన్ రెడ్డి ,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం కృష్ణయ్య ,అదే విధంగా, డీన్ ప్రొ. జైపాల్ రెడ్డి ,ఇన్చార్జ్ డాక్టర్ పి శివకుమార్ సింగ్ ,అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస్ ,డాక్టర్ కోమలి విద్యార్థులు పాల్గొన్నారు.

## మూకర్లాబాద్ హెచ్ఎం పెంటయ్య పదవిరమణ కార్యక్రమంలో పలువురు వ్యక్తులు



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** పదవి రమణ అనంతరం విశేష జీవితం కూడా ఆరోగ్యంగా ఉండాలని మండల విద్యాధికారి రాజునాయక్ తెలిపారు. పాఠశాల బాలరాజ్ హెచ్ఎం ఆధ్వర్యంలో మంగళవారం మొక్కల రాబాద్ పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయుడు పెంటయ్య పదవిరమణ కార్యక్రమం సందర్భంగా ఆయన దంపతులకు ఘనంగా సన్మానం చేశారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా ఎంతో కాలం ఎంతోమంది విద్యార్థులకు తన దగ్గర ఉన్న విద్యను బోధించి ప్రతిభవంతులను చేసిన ఘనత ఉపాధ్యాయలేదేనని తెలిపారు.అలాంటి ఉపాధ్యాయులకుఉన్న స్థానం మరెవరికి ఉండదని ఆయన తెలిపారు.నేటి విద్యార్థులు కూడా గురువులను పదిలంగా చూసుకునే వారి నుండి ఎంతో నేర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన పనిచేసిన పాఠశాలలో నుండి ఎంతోమంది ఉపాధ్యాయులు వచ్చి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా శాఖ అధ్యక్షుడు జి మధు మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, ఎంఎన్ఈవో సురేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే.నారాయణ జిహెచ్ఎం వెంకటేశ్వర్లు రాష్ట్ర అసోసియేమెంట్ అధ్యక్షుడు జయపాల్ రెడ్డి చంద్రకాంత్ భీమ్ రెడ్డి విజయనందరెడ్డి పొట్టి శ్రీను శ్రీనివాస్ రెడ్డి ఖాదర్ రాములు అయ్యా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని ధర్నా




**అమరచింత, మేజర్ న్యూస్:** జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. అజయ్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా ఉపాధి కూలీలకు పనిచేసిన దినాలకు వేతనాలు చెల్లించడం లేదని విచారం వ్యక్తం చేశారు. కూలీలకు బిల్లులు రాకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆందోళన చెందారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉపాధి పనుల ప్రదేశాలలో కూలీలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను కూలీలకు పంపిణీ చేయాలని, పని ప్రదేశంలో టెంట్లను వేయాలని ఆయన కోరారు. ఏడాదికి కూలీలకు 200 రోజులు పనిరోజులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రోజు కూలి 600 రూపాయలు ప్రకారం కూలీలకు చెల్లించాలని అజయ్ కోరారు. అనంతరం ఎంపీ ఓ నరసింహయ్యకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు శంకర్, మోహన్, చిట్టెమ్మ, షేక్ అహ్మద్, చంద్రమ్మ, అనంతమ్మ, అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డాకులలో ఇంటర్ ఉత్తీర్ణత 75 శాతం





**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలలో అడ్డాకుల జూనియర్ కళాశాల విద్యార్థులు ఆశాజనకమైన ఫలితాలను సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరానికి 119 మంది విద్యార్థులు పరీక్షలు హాజరుకాగా 45 మంది 38 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరంలో 154 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 115 మంది 75 శాతం తో ఉత్తీర్ణత సాధించారు. కాగా మొదటి సంవత్సరంలో ఎంపీసీ కి చెందిన శ్రీనిధి, మౌనిక 470 మార్కులకు గాను 448, 422 మార్కులు సాధించారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరంలో బైపిసి కి చెందిన జ్యోతి, ఎంపీసీ కి చెందిన హేమలతలు 1000 మార్కులకు గాను 922, 899 మార్కులతో టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శివరామకృష్ణ, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

# అభివృద్ధి కార్యక్రమాలు అమలులో నిర్లక్ష్యం కు తావు లేదు

**- వేసవి లో త్రాగు నీటి సమస్య రాకుండా పరిష్కరించాలి**

**- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం కు రశీదు ఇవ్వాలి**

**- పెండింగ్ పర్యాటక అభివృద్ధి పనులు పూర్తి చేయాలి - సి.ఎం.అర్ బకాయిలు మిల్లర్ల నుండీ రికవరీ చేయాలి**

**- సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఎండాకాలంలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్రఎక్సైజ్ పర్యాటక ,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి చిన్నారావు అధికారులను ఆదేశించారు. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో, జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక శాఖ,సాంస్కృతిక శాఖ మంత్రి త్రాగునీటి సరఫరా,ధాన్యం కొనుగోలు, పర్యాటక అభివృద్ధి పనులు,గ్యాస్ సబ్సిడీ తదితర అంశాలు సమీక్షించారు.వేసవి లో త్రాగు నీటి సరఫరా పరిస్థితి పై సమీక్షించారు. జిల్లాలో హాబిటే షన్ లు,పట్టణ ప్రాంతాలలో త్రాగు నీరు సరఫరా పై మిషన్ భగీరథ అధికారులు వివరించారు. మంత్రి మాట్లాడుతూ రిజర్వాయర్లలో నీటి నిల్వల కు ఇబ్బంది లేదని ,నిర్వహణ లో కొన్ని లోపాలు ఉన్నవని,వాటిని పరిష్కరించి వేసవి లో త్రాగు నీటి సరఫరాలో ఇబ్బంది. లేకుండా చూడాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితి లో త్రాగునీరు సరఫరా చేసే ందుకు గౌరవం రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు కోటి రూపాయలు నిధులను మంజూరు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు ఇంకా అదనంగా రామినేటి సరఫరాలో సమస్యలుంటే శాసనసభ్యుల ఎస్.డి.ఎఫ్ నిధులు కూడా వినియోగించుకోవచ్చని ఈ సందర్భంగా తెలిపారు. ధాన్యం కొనుగోలు పై సమీక్షించారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే నిర్ణీత తేమశాతం,నాణ్యతా ప్రమాణాలు ఉన్న ధాన్యం తూకం వేసిన వెంటనే కొనుగోలు చేసిన ధాన్యం పరిమాణం ననుసరించి రశీదు అంద చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ వంద శాతం అమలు చేయాలని ఆదేశించారు.రైతు లు ధాన్యం ను మిల్లులకు రవాణా చేసుకుని పడిగాపులు పడకుండా కొనుగోలు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు మిల్లులకు పంపించాలని ఆదేశించారు ఎట్టి పరిస్థితి లో తేమ,తాలు పేరిట తరుగు తీయవద్దని స్పష్టం చేశారు. గత రబీ లో మిల్లర్ లు వడ్లు మిల్లింగ్ చేసి బియ్యం డెలివరీ చేయకుండా అమ్ముకున్న మిల్లర్ ల నుండి 150 కోట్ల మేర బకాయిలు రికవరీ చేయాలని,అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ప్రత్యేక అధికారులను నియమించి కొనుగోళు పర్యవేక్షణ చేయాలని సూచించారు. మార్కెట్ యార్డు ల వద్ద నిధులతో అదనంగా టార్పాలిన్ లు కొనుగోలు చేయాలని,వర్షం పడితే ఒక్క ధాన్యం గింజ తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మార్కెట్ యార్డులలో రైతులకు త్రాగునీరు టాయిలెట్లు షెడ్డు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు ధాన్యం కొనుగోలు నిర్వాహకులు అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోళ్ళు సాఫీగా నిర్వహించేలా సమీక్షించి ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ కు సూచించారు. ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ కు 500 రూ లు సబ్సిడీ అంద చేస్తుందని,పేరు,ఆధార్ నెంబర్,రేషన్ కార్డులో తప్పుల వలన అర్హులు మిస్ అయ్యారని అన్నారు.200 యూనిట్ లోపల విద్యుత్ వినియోగించుకునే వారికి జీరో బిల్లు రాకుంటే వాటిని కూడా సరి చేయాలని సూచించారు. 15 రోజుల్లో ప్రోఫోర్మా రూపొందించి అర్హులైన వారు ఉంటే జాబితా రూపొందించి డేటా తయారు చేయాలని సూచించారు.నూతన రేషన్ కార్డు లు కూడా అంద చేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో పర్యాటక అభివృద్ధి పనులు సమీక్షించారు. ప్రభుత్వం మంజూరు చేసిన పనులు వెంటనే చేపట్టాలని అన్నారు. పిల్లల మర్రి లో,కోయిల్ సాగర్ లో ప్రభుత్వం మంజూరు చేసిన పనులు వెంటనే టెండర్ పిలిచి చేపట్టాలని ఆదేశించారు. శిల్పారామం లో ఉన్న ఆడిటోరియం లో సౌండ్ ప్రూఫ్‌కు ఎస్టిమేట్ వేయాలని పర్యాటక అభివృద్ధి శాఖ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.మన్యంకొండ లో హరిత హోటల్ ,కళ్యాణ మండపం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు..ట్యాంకుబండ్ నెక్లెస్ రోడ్డు, ఐ లాండ్ పనులు రీ ఎస్టిమేట్ చేయాలని ఆదేశించారు. మహబూబ్ నగర్ లో నిర్మాణం లో ఉన్న టూరిజం హోటల్ పనులు ప్రగతి సమీక్షించారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ. శిల్పారామం లో నాడు బలవంతంగా ప్లాట్లను ఓనర్స్ ద్వారా తీసుకున్నారని , అట్టి ప్లాట్లు శిల్పారామానికి అవసరమైతే తీసుకుని నష్టపరిహారం ఇవ్వాలని, శిల్పారామానికి అవసరం లేకపోతే వెంటనే ప్లాట్లను తిరిగి ఓనర్స్ అప్పజెప్పాలని ఆయన అధికారులను ఆదేశించారు. రెవెన్యూ భూములు అని అధికారులు చెప్పగా గత 15 సంవత్సరాల క్రితం లే ఔట్ చేసినప్పుడు రెవెన్యూ అధికారులు ఎందుకు ఊరుకున్నారని ఆయన ప్రశ్నించారు. వెంటనే మంత్రి గారు కల్పించుకుని వారం రోజుల్లోపు శిల్పారామం ప్లాట్ల విషయం లో ఫిజికల్ గాను రికార్డు రూపంలోను నివేదిక ఇవ్వాలని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీచేశారు. 48.99 కోట్ల రూపాయల తో పెద్ద చెరువు దగ్గర ఐస్ లాండ్ , సుందరీకరణ, నెక్లెస్ రోడ్ నిర్మాణం చేపట్టేందుకు గతంలో ఎస్టిమేట్స్ చేయగా 7 కోట్ల రూపాయల పనులు పూర్తి చేయడం జరిగిందని, బిల్లులురాని కారణంగా అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా, స్థానిక ఎమ్మెల్యేతో కలిసి రీ ఎస్టిమేషన్ తయారు చేసి, 3 వారాల్లోగా నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఎంతో ఖర్చు చేసి శిల్పారామం నిర్మించారని, కానీ ఫంక్షన్ హాలు నిరుపయోగంగా ఉందని దానిని ఉపయోగించుకోవాలంటే సౌండ్ ప్రూఫ్ కావాలని, మొన్న ఉగాది వేడుకలు నిర్వహించిన సందర్భంగా సౌండ్ ప్రూఫ్ లేకపోవడం చేత ఇబ్బందులు కలిగినట్లు చెప్పారు. శిల్పారామం లో సౌండ్ ప్రూఫ్ కోసం ఎస్టిమేట్స్ ను వెంటనే తయారు చేసి నివేదిక ఇవ్వాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. మన్యం కొండ దగ్గర నిర్మించే హోటల్ ను అన్ని రకాల వసతులు కల్పించాలని ఆయన కోరారు. దేవరకద్ర శాసన సభ్యులు జి.మధు సూదన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం లో త్రాగు నీటి పనులు,కోయిల్ సాగర్ పర్యాటక పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ జడ్పీటీసీ



**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని పెద్ద మునగాలచెడ్‌లో మంగళవారం అడ్డాకుల, పెద్దమందడి మాజీ జడ్పీటీసీలు రాజశేఖర్ రెడ్డి, రఘుపతి రెడ్డిలు వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజితోత్సవ బహిరంగ సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అడ్డాకుల మండలం మరియు అన్ని మండలాలు, గ్రామాల నుంచి వేలాదిగా బహిరంగ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అడ్డాకుల మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టి. శ్రీనివాస్ రెడ్డి, మండల సింగిల్ విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీ మాజీ కో ఆప్షన్ పొన్నకల్ మహిమూద్, మండల మాజీ కోఆప్షన్ ఖాజా గోరి, పెద్దమందడి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వేణు, సీనియర్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపిటీసీలు చంద్రయ్య, గణేష్, శ్రీనివాసులు, ఆంజనేయులు సాగర్, రమేష్ గౌడ్, మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, అడ్డాకుల మండలంలోని అన్ని గ్రామాల ముఖ్యనాయకులు, సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, యువ నాయకులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ విద్య కై కృషి చేయాలి : పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ బాబు




**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** ఈనెల 25, 26, 27 తేదీల్లో ఖమ్మం నగరంలో జరిగే ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మా సభల గోడపత్రికను పాలమూరు యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ బాబు పరిపాలన భవనంలో మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అందరికీ విద్య అందాలనే లక్ష్యంతో, శాస్త్రీయతతో కూడిన విద్యా, ఉపాధి అవకాశాలు క్షేత్రస్థాయిలో విద్యార్థుల్లోకానికి అందించాలని సుదీర్ఘకాలంగా ఎస్ఎఫ్ఐ ఉద్యమిస్తుందని ఎంతోమంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుపై ఎస్ఎఫ్ఐ బాటలు వేసిందని అలాంటి సంఘం రాష్ట్రస్థాయి మహాసభలు ఖమ్మం నగరంలో జరుగుతున్న సందర్భంగా విజయవంతం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పియూ అధ్యక్ష కార్యదర్శులు బత్తిని రాము, వి.రాజేష్ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, రామచందర్ సహాయ కార్యదర్శిలు సాయి అభినయ్, బద్రు, ఆంజనేయులు నాయకులు బాలరాజు, సురేష్, రమేష్ ,స్వాతి, అంజలి,స్వర్ణ, అనూష, స్వప్న,పుష్ప. తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా ఉపాధి పనులు



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని పలు గ్రామాలలో ఉపాధి హామీ పనులు జోరుగా కొనసాగుతున్నాయి. గ్రామీణ ప్రజలకు ఉపాధి పనులు ఒక చక్కని అవకాశంగా మారింది.ప్రస్తుతం వ్యవసాయ పనులు లేకపోవడంతో, ఉపాధి పనులకు ఎక్కువ మంది కూలీలు హాజరవుతున్నారు. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో మంగళవారం ఒక్కరోజే 346మంది హాజరవ్వడం ఇందుకు నిదర్శనం.

## ఎంపీపీఎస్ గోలపల్లిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిదిలోని గోలపల్లి మండల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం అంగరంగ వైభవంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు జరిగాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి అనిల్ గౌడ్ ఐదోతరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు తమ చేతుల మీదుగా మార్కుల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈఓ అనిల్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సైతం అత్యుత్తమమైన, నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని తెలిపారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గ్రామస్తులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు, మెరుగైన బోధనా పద్ధతులు అందుబాటులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ ప్రాథమిక పాఠశాల చైర్మన్, సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, విద్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు కే శ్రీకాంత్, ఇందిర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల గ్రాడ్యుయేషన్ పట్ల ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు.

## సి సి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మున్సిపాలిటీ 14వ వార్డు నల్లకుంటలో సిసి రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జడ్చర్ల పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా టి యు ఎఫ్ ఐ డి సి నిధులు మంజూరు అయ్యాయని , ఆ నిధులతోనే మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో సిసి రోడ్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కోనేటి నరసింహులు, పడమటయ్య, మురళి, శ్రీకాంత్, జెకె. సత్యం తదితరులు పాల్గొన్నారు.

## అండర్ డ్రైనేజ్ పైప్ లైన్లు పనులకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ధన్వాడ కార్యదర్శికి వినతి పత్రము సమర్పించిన వీధి యువకులు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోని ఆప్పాజీ నగర్ వీధిలో హాస్టల్ నుండి ఎర్రగుంట్ల వెంకట రాములు ఇంటి వరకు అండర్ డ్రైనేజ్ పైప్ లైన్ 2024లో వేసినటువంటి పనులకు అంజన్నకు పెండింగ్ బిల్స్ వెంటనే మంజూరు చెయ్యాలి. అలాగే ధన్వాడలో వివిధ వాడలో నిర్మించినటువంటి సిసి రోడ్లు మట్టి రోడ్డు అండర్ డ్రైనేజ్ పైప్ లైన్ పెండింగ్ బిల్లులను కూడా ఇవ్వాలని కార్యదర్శి గారిని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సంద రవి ముదిరాజ్, మాణిక్యాల భారత్ ముదిరాజ్, సంద శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,




**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ ఫీజులో 25% రాయితీ గడువు పొడిగింపు ఉండదని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలిపారు. మంగళవారం హైదరాబాద్ సచివాలయం నుంచి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, ఉన్నత అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్ద మొత్తంలో సహాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25% రాయితీని అందించామని, మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో, నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం ,ఆర్డీవోలు, తహసిల్దార్లు, హౌసింగ్ పిడి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రత పోలీసు బాధ్యత : డీఎస్పీ యన్. లింగయ్య



**మక్తల్ మేజర్ న్యూస్ :** ప్రజల భద్రత పోలీసుల బాధ్యతని డీఎస్పీ యన్. లింగయ్య అన్నారు. యస్.పి యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు పట్టణ కేంద్రంలో ఆజాద్ నగర్, రెడ్డి నగర్, బురాన్ గడ్డ కాలనీలలో మంగళవారం తెల్లవారుజామున 06 గంటల నుండి 8.30 గంటల వరకు డీఎస్పీ ఎన్.లింగయ్య ఆధ్వర్యంలో,సీఐ లు 01,ఎస్ఐ -07, ఏఎస్ఐ -03, హెచ్ సి లు 06, పిసిలు, స్పెషల్ పార్టీ సిబ్బంది మొత్తం 75 మంది పోలీసు అధికారులు, సిబ్బంది తో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. 07 పార్టీలుగా విడిపోయి ఏడు ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించి కొంతమంది వ్యక్తిగత వివరాలు సేకరించి ఎవరైనా కొత్త వ్యక్తులు షెల్టర్ తీసుకుంటున్నారా అని చెక్ చేసి సుమారు 350 ఇళ్లను సోదాలు నిర్వహించడం జరిగింది అని సరైన పత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. చాలా వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా, సరియైన రిజిస్ట్రేషన్ లేకుండా ఉన్నాయని అలా గుర్తింపు లేని వాహనాలతో చాలా దొంగతనాలు జరుగుతున్నాయని దొంగతనాలు నిర్మూలించడానికి ఈ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరు వాహనాలకు సంబంధించి పూర్తి పత్రాలు కలిగి ఉండాలని లేనియెడలో వాటిని సీజ్ చేయడం జరుగుతుందని ప్రస్తుతం సీజ్ చేసిన వాహనాలకు సరైన ధృవ పత్రాలు చూయించి తమ వాహనాలు తిరిగి తీసుకెళ్ళాలని డిఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.... ప్రజల భద్రత పోలీసు బాధ్యత అని నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి, ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని మరియు చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు.వాహనాల సంబందించిన అని ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలి అన్నారు. మహిళల భద్రతే పోలీస్ లక్ష్యం అన్నారు. మహిళ పట్ల, చిన్న పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారిని మానసిక, శారీరకంగా హింసించిన వారిపట్ల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ప్రజలు, మహిళలు ఆపద సమయంలో, ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన, యువకులు గుంపులు గా ఏర్పడి బహిరంగ మద్యపానం సేవించిన, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. వ్యాపార సముదాయాల దగ్గర, కాలనీ లలో, గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సీసీ కెమెరాలు ఉండటం వల్ల ఎవరైనా దొంగతనాలు చేయడానికి అయినా, అమ్మాయిలను, మహిళలను వేధించాలన్న, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించడానికి భయపడతారని. కావున ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని డిఎస్పి తెలిపారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని డీఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐ రామ్ లాల్, ఎస్ఐ లు భాగ్యలక్ష్మి రెడ్డి, అశోక్ బాబు, యస్.యం.నవీద్, కృష్ణంరాజు, రాముడు, రాజా శేఖర్ , శివ శంకర్, ఏయస్ఐ లు హెచ్ సి లు, జిల్లా స్పెషల్ పార్టీ, పోలీసు కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న రకం. దొడ్డు రకం వడ్ల కొనుగోలు కేంద్రాలు వేరువేరుగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** సన్న రకం, దొడ్డు రకం వడ్లు కొనుగోలు కేంద్రాలు వేరు వేరుగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఐ.డి. ఒ. సి సమావేశ మందిరంలో ఐ.కే.పి., పి. ఏ.సి.ఎస్. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ఏ.పి.యం, సి.సిలతో కొనుగోలు కేంద్రాల పనితీరు పై సమీక్ష నిర్వహించారు.చాలా కొనుగోలు కేంద్రాల్లో సన్న రకం దొడ్డు రకం ఒకే చోట పెట్టారని వెంటనే వేరు వేరు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పొరపాటున సన్న రకం స్థానంలో దొడ్డు రకం వడ్లు మిల్లుకు వెళ్ళాయి అని తెలిస్తే సంబంధిత సెంటర్ ను వెంటనే ముడివేయడంతో పాటు చర్యలు తీసుకొని భవిష్యత్తులో కూడా సెంటర్ పెట్టకుండా బ్యాన్ చేస్తామని హెచ్చరించారు. కొంతమంది సెంటర్ ఇంచార్జీలకు తేమ ఏవిధంగా చూడాలి, క్యాలీపర్ మిషన్ ద్వారా పరీక్ష ఏవిధంగా చూడాలో తెలియదని అలాంటి వారికి వెంటనే శిక్షణ ఇవ్వాలని లేకుంటే వేరే వాళ్లను నియమించాలని సూచించారు. చాలా కేంద్రాల్లో పెడస్టల్ ఫ్యాన్ వాడకుండా నామ మాత్రానికే పెట్టీ సెంటర్ నిర్వహిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి కొనుగోలు చేసి ఇవ్వాల్సిన బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులదేనని అప్పుడే నాణ్యమయిన బియ్యం ఆశించవచ్చన్నారు. నిర్ణీత నమూనాలో రిజిస్టర్లు నిర్వహించాలని, వచ్చిన వడ్ల వివరాలు, తేమ శాతం తేదీల వారిగా నిర్వహించాలని సూచించారు. సరసమైన సగటు నాణ్యత నిబంధనలు పాటించి వరి కొనుగోలు చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జిల్లా కోపరేటివ్ అధికారి బి. రాణి, డి. యం . జగన్మోహన్, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్



**మహబూబ్ నగర్ టౌన్ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ హచ్ సొసైటీ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జేజేఆర్ గార్డెన్ లో మంగళవారం హజ్ యాత్రలకు వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ హచ్ సొసైటీ హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని మహబూబ్ నగర్ హచ్ సొసైటీ అధ్యక్షుడు మహమూద్ అలీ సూచించారు. ఈ టీకా మెనింగోకాకల్ మెనింజైటిస్ నుండి రక్షిస్తుంది, ఇది హజ్ సమయంలో రద్దీగా ఉండే పరిస్థితులలో త్వరగా వ్యాపించే ఒక తీవ్రమైన ప్రాణాంతకమైన ఇన్‌ఫెక్షన్ నుంచి రక్షిస్తుందని పేర్కొన్నారు. హజ్ యాత్రికులు టీకాలు వేయించుకోవడం గురించి మరియు ఇతర ముఖ్యమైన విషయాల గురించి మరింత సమాచారం కోసం రాష్ట్ర హజ్ కమిటీ వెబ్‌సైట్ లేదా కేంద్ర హజ్ కమిటీ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ సొసైటీ కార్యదర్శి మే హారాజ్ ఉద్దీన్, సంఘం సభ్యులు రవుఫ్ పాషా, మహమ్మద్ రఫీక్, ఖాజా నిజాముద్దీన్, మహమ్మద్ ఫైజ్ ఉద్దీన్, అహ్మద్ పటేల్, రజాక్, నుసురత్,మహమ్మద్ ఇలియాస్, మహమ్మద్ హర్షద్ అలీ పాల్గొన్నారు.

## అంబేద్కర్ జాతర కరపత్రం విడుదల



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రము లోని మంగళవారం నాడు అంబేద్కర్ కామిటల్ దగ్గర అంబేద్కర్ జాతర కరపత్రం విడుదల చేయడం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగే ఈ నెల 26వ తేదీన శనివారం పెద్ద ఎత్తున రాగలరని కోరుతున్నాను అని వారు తెలిపారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, దేవరకద్ర మాజీ మార్కెట్ చైర్మన్ దొబ్బలి అంజనేయులు.అంబెద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కె.రాజు ఉపాధ్యక్షులు గోపి చంద్ర శేఖర్, బాలు,కూర్మన్న,నాగరాజు, సురేష్ ,శ్రీను,పాల్గొనడం జరిగింది.కార్యక్రమం ముఖ్య కరపత్రం విడుదల ముఖ్య కార్యకర్త నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు.సత్యనారాయణ సాగర్.. పాల్గొన్నారు.

## భూభారతి చట్టం 2025 మండల స్థాయి అవగాహన కార్యక్రమానికి అందరూ హాజరు కావాలి

**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండల కేంద్రంలో 24 తారీకు నాడు జరగబోయే భూభారతి చట్టం 2025 మదనాపురం రైతు వేదిక దగ్గర వనపర్తిజిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, ప్రభుత్వ అధికారులు, తహసిల్దార్ పాల్గొంటారు. కావున మదనాపురం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు రైతులు ఈ యొక్క కార్యక్రమాని విజయవంతం చేయవలసిందిగా మదనాపురం తాసిల్దార్ కోరారు.

## వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్

**మద్దూరు మేజర్‌న్యూస్:** జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ మంగళవారం రోజు పట్టణ కేంద్రంతోపాటు దోరేపల్లి, పల్లెగడ్డ తండా , చెందిన వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. రైతులు వరి ధాన్యం స్వీకరించడానికి వచ్చే సమయంలో నాణ్యత ప్రమాణాలు అయినా చెత్త తాలు, మట్టి పెడ్డలు, రాళ్లు, తేమశాతం 17.0% ఉండేలా చూసుకోవాలని అన్నారు. అలాగే అకాల వర్షాల వలన కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే రైతులకు అవసరమైన దగ్గర సెంటర్ సంబంధిత అధికారులు టార్పాలిన్ లు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రావణ్ కుమార్, శ్వేత, రైతులు పాల్గొన్నారు.

# భూభారతితో శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే మెగా రెడ్డి

### - భూభారతి చట్టంతో ప్రతి అంశాన్ని ప్రజలు అవగాహన చేసుకోవాలి : కలెక్టర్ ఆదర్శ సురభి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** భూ సమస్యల పరిష్కారం భూభారతి చట్టం ద్వారా శాశ్వత పరిష్కారం జరుగుతుందని మాయదారి ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో వేయడం జరిగిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధరణి చట్టం ద్వారా ఏర్పడిన సమస్యలు ఏమిటి భూభారతి చట్టం వల్ల కలగనున్న లాభాలు ఏమిటి అనే విషయం తెలుసుకోవడానికి ప్రతి మండలంలో రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు గత ప్రభుత్వం 18 లక్షల ఎకరాల భూమిని మాయం చేసి తీసుకొచ్చిన మాయదారి ధరణి చట్టాన్ని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బంగాళాఖాతంలో వేయడం జరిగిందని ధరణి స్థానంలో రైతులకు మేలు కలిగే రైతు పక్షపాతి అయిన భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు ధరణి చట్టం ప్రకారం తాసిల్దార్ ఒకసారి రిజిస్ట్రేషన్ చేస్తే అందులో తప్పులు ఉన్న ఏ సమస్య ఉన్న తిరిగి సరి చేసేందుకు తాసిల్దార్ గాని ఆర్డీవో లేక కలెక్టర్లు కు సైతం అధికారం లేకుండా ఉండేది అని గుర్తు చేశారు సమస్యలు ఉంటే ఆర్డిఓ కలెక్టర్ కు అప్పీల్ చేసుకునే రెండించల వ్యవస్థ భూభారతి చట్టంలో కల్పించడం జరిగిందని అన్నారు భూ సమస్యల పరిష్కారానికి గతంలో 1000 రూపాయలు చాలానా కట్టి సివిల్ కోర్టులో కేసు పెట్టాల్సి వచ్చేదని ఇప్పుడు ఒక్క రూపాయి కూడా కట్టనవసరం లేదని అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు దరఖాస్తు చేసుకున్న రోజుల్లో ఏ చర్య తీసుకోకుంటే ఆటోమేటిగ్గా పరిష్కారం అయిపోతుందని తెలిపారు భూ సమస్యలు సర్వే చేయడానికి త్వరలో 1000 మంది సర్వేలు నియామకం చేపట్టడం జరుగుతుందని మరో 600 మంది ప్రైవేటు సర్వేర్లకు శిక్షణ ఇచ్చి సేవలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు గత ప్రభుత్వం రెవెన్యూ అధికారులపై నిందలు మోపి వీఆర్వో వ్యవస్థను రద్దు చేసిందని భూభారత చట్టం ప్రకారం తిరిగి వస్తా బలోపేతం అవుతుందని చెప్పారు గ్రామాల్లో సలహా కమిటీ ఏర్పాటు చేసి రైతుల భూ సమస్యలు క్షేత్రస్థాయిలో పరిశీలించి తాసిల్దార్ స్థాయిలో పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారానికి శాసనసభ్యులు చైర్మన్ గా వ్యవహరిస్తారని తద్వారా సమస్యలు పరిష్కరించేందుకు అవకాశం ఏర్పడుతుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక 26 లక్షల మంది రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు విశ్రాంత ఐఏఎస్ మురళి సలహాలు సూచనలు మేరకు ప్రతి మండల కేంద్రంలో ఐదు కోట్ల రూపాయల వ్యయంతో అన్ని మౌలిక సదుపాయాలతో పాఠశాలలు నిర్మించి బస్సులు ఇచ్చి చుట్టుపక్కల గ్రామాల నుంచి విద్యార్థులను తరలించి విద్యాభ్యాసం చేయడం జరుగుతుందని అన్నారు కలెక్టర్ ఆదర్శం సురభి మాట్లాడుతూ ప్రభుత్వం ఏదైనా కొత్త చట్టం తీసుకొచ్చినప్పుడు అందులోని ప్రతి అంశాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ప్రజలకు ఉందని తెలిపారు సమస్యలు వచ్చి న్యాయవ్యవస్థకు వెళ్లక చట్టంలో ఉన్న అంశం నాకు తెలియదు అని చెప్పడానికి వీలు లేదన్నారు ఇంతకుముందు ఉన్న ధరణి చట్టంలో ఉన్న సమస్యలు పరిష్కారానికి మేధావులతో చర్చించి భూభారతి చట్టం-20 25 తీసుకురావడం జరిగిందని చెప్పారు వాటి నిబంధనలు తీసుకురావడానికి కొన్ని సంవత్సరాలు సమయం పట్టిందని కానీ భూభారతి చట్టం ఏర్పాటు చేశాక నిబంధనలు కేవలం రెండు నెలల్లో రూపొందించడం గొప్ప విషయం అన్నారు ఇందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు భూభారత చట్టం ప్రకారం ఏదైనా భూమి రిజిస్ట్రేషన్ చేసే ముందు క్షేత్రస్థాయిలో సర్వే చేసి నాలుగు దిక్కుల హద్దులు నిర్ణయించుకొని పట్టా పాస్ పుస్తకంలో భూమి వివరాలతో పాటు మ్యాపు ముద్రించడం జరుగుతుందన్నారు తద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా ఉంటుందని కలెక్టర్ తెలిపారు రిజిస్ట్రేషన్ లో లేదా మోటివేషన్ సక్సెస్ సమయంలో తప్పు జరిగిందని భావిస్తే ఆర్డిఓకు అప్పిలు చేసుకుని అవకాశం ఉంటుందని పేర్కొన్నారు ఆర్ డి ఓ స్థాయిలో కూడా తప్పు చేస్తే కలెక్టర్ కు అప్పిల్ చేసుకోవచ్చని వివరించారు ప్రతి భూమికి ఒక భూదార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఉద్దేశపూర్వకంగా ఎవరైనా తప్పుడు సమాచారం ఇచ్చి రిజిస్ట్రేషన్ లేదా ముటేషన్ చేయించుకున్న లేదా అధికారులు తప్పు చేసిన అప్పిళ్లు చేసుకుంటే తప్పు చేసిన వారికి నోటీస్ ఇవ్వడం జరుగుతుందని అధికారులు తప్పు చేస్తే చర్యలు తీసుకొని తప్పును సరి చేయడం జరుగుతుందని వివరించారు ఎవరిదైనా భూమి రికార్డులు కావాలి అనుకుంటే తహసిల్దార్ సర్టిఫైతో వివరాలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు పెండింగ్ లో ఉన్న సాదా బైనామా కేసులను సైతం ఆర్డిఓ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించుకునే అవకాశం భూభారతి చట్టంలో కల్పించిందన్నారు అందుకే భూభారతి చట్టంపై ప్రజలు క్షుణ్ణంగా తెలుసుకోవడానికి చట్టం గురించి కరపత్రాలు పంచడం జరుగుతుందన్నారు భూభారతి చట్టం గురించి అదనపు కలెక్టర్ జి వెంకటేశ్వర్లు ఆర్డిఓ సుబ్రహ్మణ్యం ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు నాయక్ తహసిల్దార్ తిలక్ కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఎంపీడీవో శంకర్ నాయక్ తదితరులున్నారు.

## కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆలోచనలు , ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి చట్టం అమలుపై కలెక్టర్లు మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి మంగళవారం నాడు చీఫ్ సెక్రటరీ శాంతికుమారితో కలిసి భూభారతి , ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ ఆర్ ఎస్ తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన చిరస్మరణీయమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని ఈ చట్టాన్ని అమలుచేయవలసిన బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. భూభారతి చట్టంపై పైపైనే కాకుండా లోతుగా అధ్యయనం చేసి ప్రజల్లోకి వెళ్లాలని కలెక్టర్లకు సూచించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలుచేస్తున్న నాలుగు మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాలకు గాను 16 గ్రామాల్లో ఈనెల 17వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఇప్పటివరకు ఈసదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో 1076, నారాయణపేట జిల్లా మద్దూర్ లో 233, కామారెడ్డి జిల్లా లింగంపేట 810 ,ములుగు జిల్లా వెంకటాపురంలో 3786 మొత్తం 5,905 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈనెల 30వ తేదీలోగా పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులను పూర్తిచేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ నాలుగు పైలట్ మండలాల్లో వచ్చిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మే మొదటి వారంలో హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లోని ఒక్కో మండలాన్ని పైలట్ మండలంగా తీసుకొని 28 మండలాల్లో భూభారతి చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. దీనికిముందు ఆ నాలుగు మండలాల్లోని తహశీల్దార్ నేతృత్వంలోని అధికారుల బృందం, ఈ 28 మండలాల్లోని తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, మరో ఇద్దరు అధికారులకు భూభారతి చట్టంపై వర్క్‌షాపు నిర్వహించడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో 605 మండలాలకు గాను 159 మండలాల్లో భూభారతిపై అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. సిసిఎల్ఎ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను కూడా పైలట్ మండలాల్లోని రెవెన్యూ సదస్సులలో చేర్చాలని సూచించారు. యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మే మొదటివారంలోగా పూర్తిచేసి నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రిగారు కలెక్టర్లను ఆదేశించారు. నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్దిదారులను ఎంపిక చేయాలని, 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారిని నియమించి అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని, అనర్హులను ఎంపిక చేస్తే ఆ గెజిటెడ్ అధికారిదే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగితేనే డబ్బులు విడుదల చేయాలని సూచించారు. నిర్మాణదశలను బట్టి లబ్దిదారులకు ప్రతిసోమవారం నాడు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమచేయాలని సూచించారు. లబ్దిదారులకు తక్కువ ధరకు స్టీల్ సిమెంట్ ఇచ్చేవిధంగా త్వరలో పరిశ్రమల శాఖామంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఆదిలాబాద్ , జగిత్యాల , నిజామాబాద్ వనపర్తి మంచిర్యాల, గద్వాల మొత్తం 11 జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ఆశించిన స్థాయిలో లేదని మంత్రి గారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎల్. ఆర్ .ఎస్. గడువు పెంచబోంఎల్ ఆర్ ఎస్ కు గడువు ఈనెల 30 వ తేదీతో ముగుస్తుందని మరో సారి గడువు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని మంత్రిగారు స్పష్టం చేశారు. మరో వారంరోజుల వ్యవధి మాత్రమే ఉందని ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీని ఉపయోగించుకోవాలన్నారు. ఎల్. ఆర్ .ఎస్ అమలులో కలెక్టర్ల పనితీరు అభినందనీయమన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్,అదనపు కలెక్టర్ బెంషాలం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో వాగ్దేవి ప్రభంజనం



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో నేడు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ వారు మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో విజయకేతనం ఎగురవేశారు .ఈ ఫలితాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ భాగంలో అమీనా 468 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించారు .అక్షయ శ్రీ 466 మార్కులు అమృత వర్షిని మరియు వైశాలి 465 మార్కులు సాధించారు.మొదటి సంవత్సరం బైపిసి విభాగంలో సంజన 436 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించారు .ఫరీహ, పాయల్ సింగ్ మరియు మదియా తరహ 435 మార్కులు సాధించారు సెకండ్ ఇయర్ ఎంపీసీ భాగంలో నవనీత్ గౌడ్ 992 మార్కులు బైపిసి విభాగంలో రబ్ ష 991 మార్కులు సఫూరా 989 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు .కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ,ఇంతటి ఘనవిజయాన్ని సాధించడానికి అధ్యాపకులు అందరూ కూడా ఇన్నోవేటివ్ సైంటిఫిక్ టీచింగ్ అప్రోచ్ తో నాణ్యమైన బోధన అందించి విజయం సాధించడం జరిగిందని తెలిపారు .ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు .ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గీతాదేవి ,అకాడమీ ఇంచార్జ్ పావని రెడ్డి, యాజమాన్య సభ్యులు కోట్ల శివకుమార్ ,రాఘవేంద్రరావు, నాగేందర్, సతీష్ రెడ్డి ,బాబుల్ రెడ్డి ,రఘువరన్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ జ్యోతినందన్ రెడ్డి ఎంసెట్ ఇంచార్జ్ షాకీర్ ఎగ్జామినేషన్ ఇంచార్జ్ చెన్నయ్య,యాకూబ్ ,హుస్సేన్ మరియు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట భోజనం చేసిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్



**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండల కేంద్రంలోని కుంటోళ్ల బాలయ్య అనే లబ్ధిదారుని ఇంట్లో మంగళవారం ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ లో నివాసం ఉండే ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లు ఉన్నత వర్గాల ప్రజలు తినే సన్న బియ్యాన్ని సామాన్య ప్రజలు సైతం తినాలి అనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రములోని 3.10 కోట్ల మంది ప్రజలకు ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. తమ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అందులో భాగంగానే చౌక ధర దుకాణం ద్వారా పేద ప్రజలకు సన్న రకం బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని బాలయ్య ను శాసన సభ్యులు ప్రశ్నించగా సన్న బియ్యం అన్నం ఎంతో రుచికరంగా ఉందని ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి ఫోటో దిగారు. రుచికరమైన భోజనం పెట్టినందుకు బాలయ్య కుటుంబానికి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. సహాపంక్తి భోజనం లో ఆర్డీఓ సుబ్రమణ్యం,మండల తహసిల్దార్ లక్ష్మి, ఇతర మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు సత్యశిలా రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాడల పర్వతాలు తదితరులు ఉన్నారు.

## టిప్పర్లను అడ్డుకున్న వారిపై కేసు నమోదు

**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** రోడ్డు నిర్మాణ పనుల నిమిత్తం మొరం తెస్తున్న టిప్పర్లను అడ్డుకున్న వారిపై కేసు నమోదైన సంఘటన మండల పరిధిలోని దేపల్లిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేపల్లి గ్రామంలో రోడ్డు నిర్మాణ పనుల నిమిత్తం ఆగిర్యాల్ గ్రామం కొందుర్గు మండలం రంగారెడ్డి జిల్లాకు చెందిన కుర్వ యాదగిరి రెండు టిప్పర్లు మొరం వేస్తుండగా దేపల్లి గ్రామానికి చెందిన దామోదర్, బాలకిష్టయ్య, పద్మయ్య వెంకటేష్‌లు యాదగిరిని బూతులు తిడుతూ చంపేస్తామని బెదిరించారని, కుర్వ యాదగిరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## ఎండాకాలంలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** ఎండాకాలంలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎక్సైజ్ మరియు టూరిజం శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో, జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా యెన్నం మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ధాన్యం అమ్మిన వెంటనే రసీదు ఇవ్వాలని, ధాన్యాన్ని మిల్లులకు తరలించే బాధ్యత రైతులది కాదని, అది మిల్లర్లు తీసుకోవాలని ఈ విషయం లో అధికారులు దృష్టి సారించాలని ఆయన సూచించారు. శిల్పారామంలో నాడు బలవంతంగా ప్లాట్లను ఓనర్స్ ద్వారా తీసుకున్నారని , అట్టి ప్లాట్లు శిల్పారామానికి అవసరమైతే తీసుకుని నష్టపరిహారం ఇవ్వాలని, శిల్పారామానికి అవసరం లేకపోతే వెంటనే ప్లాట్లను తిరిగి ఓనర్స్ అప్పజెప్పాలని ఆయన అధికారులను ఆదేశించారు. రెవెన్యూ భూములు అని అధికారులు చెప్పగా గత 15 సంవత్సరాల క్రితం లే ఔట్ చేసినప్పుడు రెవెన్యూ అధికారులు ఎందుకు ఊరుకున్నారని ఆయన ప్రశ్నించారు. వెంటనే మంత్రి కల్పించుకుని వారం రోజుల్లోపు శిల్పారామం ప్లాట్ల విషయం లో ఫిజికల్ గాను రికార్డు రూపంలోను నివేదిక ఇవ్వాలని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీచేశారు. 48.99 కోట్ల రూపాయల తో పెద్ద చెరువు దగ్గర ఐస్ లాండ్ , సుందరీకరణ, నెక్లెస్ రోడ్ నిర్మాణం చేపట్టేందుకు గతంలో ఎస్టిమేట్స్ చేయగా 7 కోట్ల రూపాయల పనులు పూర్తి చేయడం జరిగిందని, బిల్లులురాని కారణంగా పనులు ఆగిపోయాయని అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా, స్థానిక ఎమ్మెల్యే తో కలిసి రీ ఎస్టిమేషన్ తయారు చేసి, 3 వారాల్లోగా నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఎంతో ఖర్చు చేసి శిల్పారామం నిర్మించారని, కానీ ఫంక్షన్ హాలు నిరుపయోగంగా ఉందని దానిని ఉపయోగించుకోవాలంటే సౌండ్ ప్రూఫ్ కావాలని, మొన్న ఉగాది వేడుకలు నిర్వహించిన సందర్భంగా సౌండ్ ప్రూఫ్ లేకపోవడం చేత ఇబ్బందులు కలిగినట్లు ఎమ్మెల్యే చెప్పారు. శిల్పారామం లో సౌండ్ ప్రూఫ్ కోసం ఎస్టిమేట్స్ ను వెంటనే తయారు చేసి నివేదిక ఇవ్వాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. మన్యంకొండ దగ్గర నిర్మించే హొటల్ ను అన్ని రకాల వసతులు కల్పించాలని ఆయన కోరారు. అధికారులతో మిషన్ భగీరథ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, గృహ జ్యోతి, కొత్త రేషన్ కార్డులు, రాజీవ్ యువ వికాసం, గ్యాస్ సిలిండర్లు తదితర అంశాలపైన మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మోహన్ రావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రం లోని మార్కెట్ యార్డ్ లో ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం వరి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సకాలంలో ధాన్యం కొంటున్నామని తెలిపారు. సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చి ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. రైతులు ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. అనంతరం తెల్కపల్లి బస్టాండ్ లో చల్లి వేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణరావు ,వైస్ చైర్మన్ జంగయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, బలస శ్రీరాములు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తిరుపతయ్య ,మండల ప్రెసిడెంట్ బండ పర్వతాలు టౌన్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు కే వెంకటయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు వినోద్ రెనయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు ఎల్ల స్వామి రాజు కిరణ్ మీరే శీను జిలాని తదితరులు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలిగించరాదు

### - తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి





**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు కలిగించరాదని చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవార మండలంలో వెంకటరెడ్డి పల్లి. మహమ్మదాబాద్ వరి ధాన్య కొనుగోలు కేంద్రంలో సోమవారం కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తడిసిన ధాన్యాన్ని తేమ శాతాన్ని పరిశీలించారు. తేమ శాతం సరిగ్గా ఉన్న అధికారులు రైతులకు టోకెన్లు గన్నీ బస్తాల ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. సంబంధిత శాఖ అధికారులకు ఫోన్ చేసి రైతులకు ఇబ్బందులు రానీయకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బిజెపి కార్యవర్గ సభ్యుల మిట్ట పరమేశ్వర్. జిల్లా కార్య వర్గ సభ్యులు తిరుపతి రెడ్డి. మండల అధ్యక్షులు మూస నర్సింలు. కురువ కృష్ణ. జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

### - పిఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి



**ఊర్కొండ, మేజర్ న్యూస్:** వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పిఏసీఎస్ గోదాం వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు పాము పండించిన ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు రైతు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారులు శ్రీనివాసులు, మండల వ్యవసాయ అధికారి దీప్తి, పిఏసిస్‌సీఈఓ వెంకట్ రెడ్డి, పి ఏ సి స్ డైరెక్టర్లు వెంకటయ్య, ఫరీద్, ఉర్కొండపేట దేవాలయ చైర్మన్ నారెడ్డి సత్యనారాయణ రెడ్డి మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :**
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
**గద్వాల జిల్లా :**
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్
**నారాయణపేట జిల్లా :** ఊట్కూర్
**వనపర్తి జిల్లా :** వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
**నాగర్‌కర్నూల్ జిల్లా :**
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757